

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

శుక్రవారం,5 సెప్టెంబర్ 2025

8 పేజీలు


## బృహత్తర ప్రణాళిక రూపకల్పనకు అధికారులు

# సమయాత్తం కావాలి

**- జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి**




**కాకినాడ,మేజర్‌న్యూస్ :** విశాఖపట్నం – కాకినాడ పెట్రోలియం,కెమికల్స్,పెట్రోకెమికల్స్ ఇన్వెస్ట్మెంట్ రీజియన్ అర్బన్‌డెవలప్మెంట్ అథారిటీ (వీకెపీసీపీ ఐఆర్ యూడీఏ) బృహత్తర ప్రణాళిక తయారీపై సంబంధితశాఖల అధికారులతో గురువారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి వీకెపీసీపీఐఆర్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కెఎస్. విశ్వనాథ్ ఐఏఎస్ విశాఖపట్నం నుంచి వర్చువల్ల్ గా హాజరయ్యారు. తొలిత వీకెపీసీపీఐఆర్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కెఎస్. విశ్వనాథ్ విశాఖపట్నం –కాకినాడ పెట్రోలియం ,కెమికల్స్, పెట్రోకెమికల్స్ ఇన్వెస్ట్మెంట్ రీజియన్‌అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ప్రాజెక్టు వివరణ, నేపథ్యాన్ని అధికారులకు వివరించారు. ఆంధ్రప్రదేశ్ మెట్రోపాలిటన్ రీజియన్‌అండ్‌అర్బన్ డెవలప్మెంట్ అథారిటీస్ చట్టం –2016నిబంధనల ప్రకారం పీసీపీఐఆర్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ప్రాంతానికి 30సంవత్సరాల పర్స్పెక్టివ్ ప్రణాళిక రూపకల్పనకు శ్రీకారం చుట్టిందన్నారు. దీని ప్రకారం విశాఖపట్నం–కాకినాడ పెట్రోలియం, కెమికల్స్, పెట్రోకెమికల్స్ ఇన్వెస్ట్మెంట్ రీజియన్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పెర్స్పెక్టివ్ ప్లాన్–2051,ఆధునికరించిన డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్–2041, డెవలప్మెంట్ ప్లాన్ – 2041 తయారీకి కార్యచరణ ప్రారంభించిందన్నారు. వీకెపీసీపీఐఆర్ యూడీఏకి సంబంధించి విశాఖపట్నం,కాకినాడ, అనకాపల్లి జిల్లాల్లో 640చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో 10 మండలాల్లో దీని పరిధి విస్తరించి ఉందని ఆయన వివరించారు. వీకెపీసీపీఐఆర్ యూడీఏకి ప్రణాళిక రూపకల్పనలో భాగంగా తొలి దశ కింద సంబంధితశాఖలఅధికారులతో సమావేశం నిర్వహించడం జరుగుతుందని

- తరువాయి 2లో..

## నగర అభివృద్ధి ధ్యేయంగా

# కూటమి ప్రభుత్వ పాలన

**- శాసనసభ్యులు వనమాడి కొండబాబు**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** నగర అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వ పాలన కూటమి ప్రభుత్వ పాలన సాగుతుందని, గత వైసిపి ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన రోడ్లను నేడు కూటమి ప్రభుత్వం కొత్త రోడ్లను వేయడం జరుగుతుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. దుమ్ముల పేటనుండి కుంభాభిషేకం వరకు నిర్మిస్తున్న రోడ్లను గురువారం శాసనసభ్యులు కొండబాబు నగరపాలక సంస్థ మరియు KSPL అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో కాకినాడ నగరంలో రోడ్లు నిర్లక్ష్యానికి గురయ్యాయని, దుమ్ములపేట నుండి కుంభాభిషేకం మరియు కాకినాడ బీచ్‌కు వెళ్లే ప్రధాని రహదారి పెద్ద పెద్ద గొంతులు ఏర్పడి రోడ్డు పాడై ప్రమాదాలు జరిగిన గత పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదని, గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రమణయ్యపేట నుండి పాత పోర్టు పోలీస్ స్టేషన్ వరకు 100 అడుగుల రోడ్డు నిర్మిస్తే గత వైసిపి ప్రభుత్వం అర కిలోమీటర్ రోడ్డు వెయ్యలేకపోగా డంపింగ్ యార్డ్ చెత్తతో రోడ్డుపై అడ్డుగా వేసి ప్రజలు రాకపోకలు సాగించలేని విధంగాతయారు చేశారని, దుమ్ములపేట నుండి కుంభాభిషేకం రహదారి గుండా నిత్యం వేల వాహనాలు పోర్టుకు మరియు ఇతర ప్రాంతాలకు నిత్యం ప్రయాణం సాగిస్తుంటాయని, నేడు కూటమి ప్రభుత్వం ఈ ప్రధాన రహదారిపై గుంతలు పూడ్చి నూతనరోడ్డునిర్మించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కెఎస్‌పిఎల్ ప్రతినిధులు జాకబ్, కోస్ట్ గార్డ్ అధికారులు మరియు స్థానిక నాయకులు తుమ్మల రమేష్, అల్లంరాజు, మూగు రాజు, ఎరుపిల్లి రాము, చొడుపిల్లి సతీష్, ఎలిపే శ్రీనివాస్,మోస ఎతురు, అర్జల్ల దాసు, చీకట్ల ఆనంద్, మోస అబ్బాయి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన

- అన్నదేవరపేట, రాగోలపల్లి ప్యాక్ సొసైటీల సందర్శన, రికార్డుల పరిశీలన
- రైతులతో కలెక్టర్ పి.ప్రశాంతి ముఖాముఖి



**తాళ్లపూడి,మేజర్‌న్యూస్ :** తాళ్లపూడి మండలంలోని రాగోలపల్లి, అన్నదేవరపేట ప్యాక్ సొసైటీలలో ఎరువుల వినియోగం, సరఫరా పరిస్థితిని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ భూసారం,పంట విస్తీర్ణం వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొనిదశల వారీగా ఎరువులను వినియోగించు కోవాలని రైతులకు సూచించారు. ఎరువులు ఎక్కువగా వేసినంత మాత్రాన దిగుబడి పెరగదని, బదులుగా నష్టం

- తరువాయి 2లో..

# ప్రాచీన వస్తువుల పేరుతో మోసం

- ఐదుగురు నిందితుల అరెస్టు
- ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం జరుపుకోవాలి
- జిల్లా ఎస్పీ బిందు మాధవ్ వెల్లడి



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ప్రాచీన, విలువైన, అరుదైన పురాతన వస్తువులు లేదా నాణేలు ఉన్నాయని వాటిని వాటి విలువ బయట మార్కెట్లలో కోట్ల రూపాయలలో ఉంటాయని ప్రజలను నమ్మిస్తున్న ఐదుగురు సభ్యుల ముఠాను కాకినాడ జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. అంతేగాక తమకు అమృత ట్రస్ట్ అనే అనాధ శరణాలయం ఉందని ఆ ట్రస్టుకు పెద్ద మొత్తంలో డబ్బులు వస్తాయని ఆ వచ్చిన డబ్బులను పేద విద్యార్థులకు, వృద్ధులకు, రోగులకు, అనాధలకు ఆన్‌లైన్ ఖాతాను ప్రారంభింప చేయించి వాటిలో కొంత సొమ్మును ప్రజలకు ఇస్తామని నమ్మించి మోసం చేస్తున్న

- తరువాయి 2లో..

# పేదల పెన్నిధి, పేదల పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రబాబు

- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు
- మొత్తం 102 మందికి రూ.57,84,809ల విలువైన చెక్కుల పంపిణీ
- కూటమి అధికారంలోకి వచ్చాక 18 దఫాలుగా రూ.3.50 కోట్ల చెక్కుల పంపిణీ






**రావులపాలెం,మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదలకు పెద్దన్నగా,పేదలపెన్నిధిగా, పేదల పక్ష పాతిగా వ్యవహరిస్తున్నారని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావువ్యాఖ్యానించారు. రావులపాలెంలోకాపుకళ్యాణమండపం గురువారం జరిగిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ ప్రధానిమోదీ ,ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌ల నేతృత్వంలో కూటమి ప్రభుత్వంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల

- తరువాయి 2లో..

# ఘనంగా శ్రీ వరసిద్ధి వినాయక నవరాత్రి మహోత్సవములు

**- 6000 మందికి భారీ అన్న సమారాధన**



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** స్థానిక గోకవరం రోడ్డులోని శ్రీ గణేష్ కృష్ణ ట్యాక్సీ స్టార్ ఓనర్స్ అండ్ వర్కర్స్ అసోసియేషన్, శ్రీ వరసిద్ధి వినాయక ఆటో గూడ్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ వరసిద్ధి వినాయక నవరాత్రి మహోత్సవములు అంగరంగ వైభవంగా జరిగాయి. ట్యాక్సీ స్టాండ్ ప్రెసిడెంట్ ముర సత్తిబాబు, శ్రీ వరసిద్ధి వినాయక ఆటో గూడ్స్ యూనియన్ ప్రెసిడెంట్ పురం శెట్టి స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలను జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రారంభించి తొమ్మిది రోజులపాటు గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి 6000 మందికి భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించి గణేష్ నిమజ్జనం కోలాహలంగా జరిపించారు. ఈ కార్యక్రమంలోమేడిపోయిన వెంకటేష్, అప్పన్న లోవ, పూర్రే చిన్ని బాబు, దేరా బాబా, ఉప్పులూరి రామకృష్ణ, భీమన శేఖర్, గండికోట ఆదినారాయణ, ద్వారా నవీన్, పోతిరెడ్డి శ్రీధర్, భీమన శివ, ఎస్ మణికంఠ, కొత్త శేషు, బోనాసు ప్రసాద్, మద్దూరి రమణ, అబ్దుల్ హబీబ్, బొట్టు విష్ణు బాబు, నాగల కన్నయ్య, అడపా సూరిబాబు, వెలుగుల సురేష్ అధిక సంఖ్యలో ట్యాక్సీ, ఆటో గూడ్స్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రాచీన వస్తువుల పేరుతో మోసం

**మొదటిపేజి తరువాయి**

ఈ ముఠాను గురువారం కాకినాడలోని గాంధీనగర్ పార్కు వద్ద అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ తెలిపారు. కాకినాడ సూర్యనారాయణ పురానికి చెందిన షేక్‌సర్దార్ ఏగుణ ఏగుణ గుణశేఖర్ ఏ మహేశ్వర్ రెడ్డి, విశాఖకు చెందిన దువ్వ రాజశేఖర్, పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంనకు చెందిన జమ్ము లక్ష్మీ దుర్గ, తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం రామవరం గ్రామానికి కండవల్లి శ్రీను, కాకినాడ రామారావు పేటకు చెందిన పడాల వెంకటరమణ లు ఈ మోసాలకు పాల్పడుతున్నారని, వీరి నుంచి ఆరు నకిలీ ప్రాచీన నాణెలు, ఒక నకిలి ప్రాచీన ప్లేటు, నాలుగు నకిలీ ధృవపత్రాలు, రెండు నకిలీ రబ్బర్ స్టాంప్లను స్వాధీనం చేసుకున్నట్లు గురువారం తన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ ప్రాచీన, విలువైన, అరుదైన వస్తువులు తమ వద్ద ఉన్నాయని వాటిని బహిరంగ మార్కెట్లలో అమ్మితే కోట్లలో డబ్బులు వస్తాయని ప్రజలు నమ్మించి మోసం చేస్తూ డబ్బులు కాజేస్తారన్నారు. ప్రాచీన నాణేలు, ప్రాచీన ప్లేట్లు అను నకిలీ వస్తువులు తయారుచేసి తర్వాత వాటిని టెస్టింగ్ చేయాలని తర్వాత వాటిని కొనే పార్టీలను రప్పిస్తామని నమ్మిస్తారన్నారు. ఒక పార్టీ వస్తుందని అతనికి లక్షల్లో డబ్బులు ఇవ్వాలని ప్రజలను నమ్మించి మోసం చేస్తున్నారన్నారు. పడాల వెంకటరమణ నకిలీ ప్రాచీన ప్లేటును, దువ్వ రాజశేఖర్, కొండపల్లి శ్రీను, జమ్ము లక్ష్మీదుర్గలు నకిలీ ప్రాచీన నాణెములను తయారు చేయించి ఆ నాణేలను షేక్ సర్దార్కు ఇవ్వగా వాటిని సర్దార్ ట్రాన్స్ఫార్మర్ ఆయిల్లో అయస్కాంతం రజను కలిపి బాగా మరిగించి మిశ్రమం తయారుచేసి నకిలీ నాణెములకు లేపనం చేసి నిజమైన వాటిగా రైస్ పుల్లు టెస్టు, నీడిల్ టెస్టు, ఉజాల టెస్టులను చేసి వాటిని అమ్ముకోవడానికి తామే పార్టీల రప్పిస్తామని ప్రజలను మోసం చేస్తూ డబ్బులు కాజేస్తారన్నారు. అప్పుడు ఇదే ముఠా షేక్ సర్దార్ను అమృత ట్రస్ట్ మేనేజర్ గాను, దువ్వ రాజశేఖర్ను హెడ్ ఆఫ్ డిపార్ట్మెంట్ గాను, కండవల్లి శీనును సెకండ్ హ్యాండ్ డిపార్ట్మెంట్ గాను వ్యవహరిస్తూ తప్పుడు పాత్ర సృష్టించి వారి హోదాలకు సంబంధించి స్టాంపులను తయారుచేసి ప్రజలను మోసం చేసి ప్రజలకు ఆన్లైన్లో బ్యాంకు ఖాతాలు ఓపెన్ చేస్తామని చెప్పి వారి నుండి 13వేల రూపాయలు వసూలు చేస్తారన్నారు. ట్రస్టు నుండి కోట్ల రూపాయల నగదును మోసపోయిన ప్రజల ఖాతాలో పడతాయని నమ్మించి వచ్చిన డబ్బు బ్యాగులలో భద్రపరిచి ఒక ఇంట్లో తాళం వేసి అమౌంట్ ప్రాసెసింగ్లో ఉన్నదని నమ్మించి బ్యాక్ ఖాతా ఓపెన్ చేయనీకుండా ఇంకా ప్రాసెస్లో ఎకౌంట్లు ఉన్నాయని కొంత డబ్బు అవసరమని నమ్మించి మోసపోయిన ప్రజల నుండి నేరుగా జమ్మూ లక్ష్మీదుర్గ అకౌంట్కు నగదును వేయించుకొని ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఇటువంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. చాలామంది ఈ విధంగా మోసపోస్తున్నారని అయితే తెలియజేయడానికి ముందుకు రాకపోవటం లేదని ఆయన చెప్పారు. అలాగే ఈ రెండు రోజుల్లో జరిగే వినాయక చవితి నిమజ్జన వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఇందులో ఎటువంటి వివాదాలు, ఘర్షణలు లేకుండా ప్రశాంత వాతావరణంలో వేడుకలు పూర్తి చేయాలని కోరారు. ప్రజలు అవగాహనతో మెలగాలని ఇటువంటి తరహా మోసాలు తెలిస్తే తమకు తెలియజేయాలని ప్రజలకు జిల్లా ఎస్పీ బిందు మాధవ్ సూచించారు. ఈ సమావేశంలో కాకినాడ డిఎస్పి మనీష్ దేవరాజ్ పాటిల్, కాకినాడ ఎస్బి డిఎస్పి కె.వి.సత్యనారాయణ, కాకినాడ క్రైమ్ ఇన్స్పెక్టర్ వి.కృష్ణ, కాకినాడ టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఎం.అప్పలనాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీస్ కాంటీన్ ప్రారంభం





**కాకినాడ, మేజర్ న్యూస్ :** పోలీసు సిబ్బందికి కావలసిన అన్ని రకాల గృహోపయోగ వస్తువులు అందుబాటు ధరలలో లభించే కొత్త సబ్సిడరీ కాంటీన్ ను జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎస్.షాన్మోహన్, జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ ప్రారంభించారు.

ఎయిర్ కండిషనర్లు, ఫ్రిజ్లు, మిక్సీలు, గ్రైండర్లు, ఫ్యాన్లు, ఇతర హోమ్ అప్లయన్సులు మరియు యూనీఫార్మ్ అవసరమైనవి అతి సరసమైన ధరలకే లభ్యమవుతాయని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. పోలీసు సిబ్బంది అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆధునిక హంగులతో ముస్తాబైన కాంటీన్ ఏర్పాటు చేశామని తెలిపారు.

కార్యక్రమంలో జిల్లా ఎస్పీ బిందు మాధవ్, కాకినాడ ఎస్డిపిఓ ఏఎస్పీ పాటిల్ దేవరాజ్ మనీష్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ ఎస్.శ్రీనివాస రావు, కాకినాడ స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి కె.వి. సత్యనారాయణ, ఏఆర్ డిఎస్పి వి.శ్రీహరిరావు, సీఐలు, ఎస్సైలు మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బృహత్తర ప్రణాళిక రూపకల్పనకు అధికారులు సమయాత్తం కావాలి

**మొదటిపేజి తరువాయి**

ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ వీకెపీసీపీఐఆర్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ప్రాంతం అభివృద్ధికి అవసరమైన బృహత్తర ప్రణాళిక రూపకల్పనకు అధికారులు సమయాత్తం కావాలన్నారు. కాకినాడ జిల్లాలో తొండంగి, యు.కొత్తపల్లి, కాకినాడ రూరల్ మండలాల పరిధిలో 15 గ్రామాల్లో వీకెపీసీపీఐఆర్ యూడీఏ ఏరియా పరిధి విస్తరించి ఉందన్నారు.కాకినాడ జిల్లాలో ప్రస్తుతం జరుగుతున్న ప్రాజెక్టు పనులు పురోగతి, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళిక రూపకల్పనకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ ప్రణాళిక తయారికి సంబంధించి ఆయా శాఖల అధికారులు తమ శాఖల పరిధిలోని వివరాలు సకాలంలో సమర్పించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులకు సూచించారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, డీఆర్వో వెంకటరావు, కాకినాడ,పెద్దాపురం ఆర్డీవోలు ఎస్.మల్లిబాబు, కె.శ్రీ రమణి, హౌసింగ్ పీడీ ఎన్వీవీ.సత్యనారాయణబీ ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఏ.రమణారెడ్డి, పరిశ్రమల శాఖ జీఎం సీహెచ్ గణపతి, సీపీవో పీ.త్రినాథ్, పాడా పీడీ చైత్ర వర్షిణిబీ ఆర్డిటిపి పి.నాయుడు, వీకెపీసీపీఐఆర్ యుడీఏ విశాఖపట్నం ప్లానింగ్ అధికారులు కె.పద్మజ, పి.రోహిణి, అసిస్టెంట్ ప్లానింగ్ అధికారి ఎన్.రేవతి, కౌడా అధికారులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన

**మొదటిపేజి తరువాయి**

ఎక్కువ అవుతుందని అన్నారు. అవసరానికి మించి ఎరువులు వాడకూడదని హెచ్చరించారు. అన్నదేవరపేట ప్యాక్ సొసైటీలో ఈ సీజన్‌లో 65 మెట్రిక్ టన్నుల యూరియా వినియోగం జరిగిందని, ఇది గత సీజన్ కంటే ఎక్కువ అని కలెక్టర్ వివరించారు. రాగోలపల్లి ప్యాక్ సొసైటీలో మాత్రం గత సీజన్, ప్రస్తుత సీజన్ వినియోగం దాదాపు ఒకే స్థాయిలో ఉండి సంతృప్తికరంగా ఉందని తెలిపారు. ప్రభుత్వం పంటలకు సరిపడే విధంగా ఎరువులు కేటాయించి సమయానికి సరఫరా చేస్తోందని, యూరియా సరఫరా విషయంలో ఎటువంటి ఇబ్బంది లేదని రైతులు ఆందోళన చెందవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. యూరియా సరఫరా వల్ల ప్రభుత్వంపై ఆర్థిక భారం ఉన్నప్పటికీ, వ్యవసాయానికి ప్రాధాన్యతనిస్తూ రైతులకు అవసరమైన ఎరువులు అందిస్తున్నామని వివరించారు. పంట సాగు కు అనుగుణంగా దశల వారీగా ఎరువులు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవరావు, జిల్లా సహకార అధికారి ఎం. వెంకటరమణ, ఇతర అధికారులు, సిబ్బంది, ప్యాక్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

## పేదల పెన్నిధి, పేదల పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రబాబు

**మొదటిపేజి తరువాయి**

పంపిణీలో భాగంగా కొత్తపేట నియోజక వర్గంలో నాలుగు మండలాలకు కలిపి 98 చెక్కులు, 4ఎల్వోసీలు మొత్తం 102 మందికి రూ.57,84,809లు సహాయంగా అందించామని తెలిపారు. కూటమి అధికారంలోకి వచ్చాక గత 15 నెలల కాలంలోనే 18 దఫాలుగా 434 మందికి రూ. 3.50కోట్లు సీఎం రిలీఫ్ ఫండ్ కింద చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు.గత వైసిపి ప్రభుత్వం హయాంలో సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు అందని ద్రాక్షగా ఉండేదని ఆయన విమర్శించారు. అటు ఆరోగ్యశ్రీలో వీలుకాని, ఇన్సూరెన్సు లేని పేద వర్గాల వారు ఆస్తులు అమ్ముకుని, అప్పుల పాలై గతంలో సీఎం రిలీఫ్ ఫండ్ సాయం కోసం ఎదురు చూస్తూ ఉంటే అరకొరగా, తమ వంధి మాగధులకు మాత్రమే ఇచ్చిన దుస్థితి జగన్ హయంలో నెలకొని ఉండేదని వ్యాఖ్యానించారు. కూటమి అధికారంలోకి వచ్చాక చేతికి వెన్నెముక లేదు అన్నట్లుగా విరివిగా పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి అందుతుందని అన్నారు. అనంతరం చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరై థాంక్యూ సీఎం సార్ అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తున్న చిన్నారులతో ముచ్చటించారు. వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో భాగంగా ఆత్రేయపురం మండలానికి చెందిన 18 మందికి రూ.11.05 లక్షలు,రావులపాలెం మండలానికి చెందిన 38 మందికి రూ.22.33 లక్షలు, కొత్తపేట మండలానికి చెందిన 30 మందికి రూ.16.27 లక్షలు, ఆలమూరు మండలానికి చెందిన 16 మందికి రూ.8.18లక్షలు, 4 ఎల్వోసీలకు గాను రూ.8.10లక్షలు మొత్తం 102 మందికి రూ.57,84,809ల విలువైన చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ,గుత్తుల రాంబాబు, ముదునూరి వెంకటరాజు,ఈదాల సత్యనారాయణమూర్తి, కొప్పిశెట్టి ప్రసాద్, గనిశెట్టి వీరేష్ మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు పొడిచేలా స్వామిత్వ సర్వే

**- ఆక్రమణల జోలికి, నాన్ లేఅవుట్‌లో కట్టిన ఇండ్ల జోలికి వెళ్ళని సిబ్బంది**
**- పంచాయతీ సిబ్బందికి రెవెన్యూ సిబ్బందికి కుదరని సమన్వయం**
**- గతంలో ఉన్న రికార్డులనే తూతూ మంత్రంగా నవీకరణ**
**- ప్రస్తుత సర్వే గ్రామ కంఠము వరకే పరిమితం అంటున్న సిబ్బంది**
**- ఇంటి పన్నులు పెంచడానికే ఈ సర్వే అని ప్రజల ఆగ్రహం**



**పెరవలి, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల స్థితిగతులు వారు కట్టే ఇంటి పన్నులు ఇంటి వైశాల్యాలు ఖాళీ స్థలాల వివరాలు మొదలైనవి తెలుసుకోవడానికి స్వామిత్వ సర్వేను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. ఈ సర్వేలో ప్రతి ఒక్క ఇంటి సర్వే నంబరు, ఇంటి పన్ను అసెస్మెంట్ నెంబరు, ఫ్యామిలీ మెంబర్స్ వివరాలు, బిల్డింగ్ ఏరియా వాల్ టు వాల్ ఏరియా, వంటి 36 కాలమ్స్ డేటాను సేకరించిన అంశాల ద్వారా అనుబంధ రికార్డులు సమాంతరంగా నవీకరించాలి అని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయి. సర్వే ప్రకారం పనులు పూర్తి చేసిన తర్వాత సంబంధిత రికార్డులు కూడా ఖచ్చితంగా సరిచూడాలని రికార్డుల నిర్వహణలో జవాబుదారీతనం కలిగి ఉండాలని డిప్యూటీ ఎంపీడీవో (ఈవో-పీఆర్డీ), పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ శాఖ అధికారులు, పంచాయతీల సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ప్రభుత్వ మార్గదర్శ కాలు స్పష్టంగా ఉన్నాయి. అయితే ఈ సర్వే ప్రక్కదారి పడుతుందని పంచాయతీ సిబ్బందికి రెవెన్యూ సిబ్బందికి మధ్య సమన్వయం లేదని డిప్యూటీ తాసిల్దార్ దే నోటీసులు ఇచ్చే బాధ్యతని పంచాయతీ సిబ్బంది చెప్తుండగా ఈఓఆర్డి దే బాధ్యతని రెవెన్యూ సిబ్బంది చెప్తున్నారు అని ప్రజలు ఆరోపిస్తున్నారు. సర్వేకు వచ్చినవారు ఆధార్ వివరాలు ఇవ్వాలని అడుగుతున్నారని ఆధార్ వివరాలు ఇస్తే తమకు ఏ ముప్పు ముంచుకొస్తుందో అని స్థానిక ప్రజలు భయపడుతున్నారు. డిప్యూటీ ఎంపీడీవో (ఈవో-పీఆర్డీ) నోడల్ అధికారి హోదాలో స్వామిత్వ సర్వే వ్యవస్థ సజావుగా సాగేలా చూడవలసి ఉన్నప్పటికీ ఆయనకు అధికారులపై పట్టు లేకపోవడం ఆయా గ్రామాలలో ఎవరికి తోచిన విధంగా వారు సర్వే నిర్వహించడం వలన సర్వే యొక్క లక్ష్యం పక్కదారి పడుతుంది. రెవెన్యూ - పంచాయతీ శాఖల మధ్య సమన్వయం తప్పనిసరి అని ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం బాధ్యతల నిర్వహణలో ఖచ్చితత్వం పాటించాలని స్వామిత్వ డేటా ప్రక్రియలో ఎటువంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా నిబద్ధతతో పనిచేయాలని ఈ సర్వేలో పాల్గొనే సిబ్బందికి ఖచ్చితమైన ఆదేశాలు ఉన్నప్పటికీ చాలా గ్రామాల్లో ఆక్రమణలలో ఇల్లు కట్టిన వారిని గుర్తించడం కానీ వారి ఇల్లు కొలవడం కానీ కొత్తగా ఇంటి పన్ను వేయటం చేయడం లేదు.

# పెరవలి మండలం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వన్ డిస్ట్రిక్ట్ - వన్ యాక్టివిటీ

**- యాక్టివిటీలో భాగంగా గురు పూజోత్సవ వేడుకలు**
**- ఘనంగా సెకండ్ లయన్స్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ ఎండార్సి విజయ్ కుమార్ రాజు బర్త్ డే వేడుకలు**



**పెరవలి,మేజర్‌న్యూస్ :** పెరవలి మండలం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 4వ తేదీ గురువారం వన్ డిస్ట్రిక్ట్-వన్ యాక్టివిటీ కార్యక్రమం లయన్స్‌క్లబ్ అధ్యక్షులు దేవరపు కేదారేశ్వర వెంకటరాయుడు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ యాక్టివిటీలో భాగంగా మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా గురుపూజోత్సవ వేడుకలు మరియు సెకండ్ లయన్స్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ ఎండార్సి లయన్ విజయ్ కుమార్ రాజు బర్త్ డే వేడుకలు భారీ కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీసర్వేపల్లి రాధాకృష్ణ చిత్ర పటానికి పులమాల అలంకరించి నలుగురు ఉత్తమ ఉపాధ్యాయులను ఎంచుకుని వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీతలు సిరిగినీడి శేషగిరిరావు రిటైర్డ్ టీచర్‌కానూరు, గుద్దటి అనురాధ టీచర్ ప్రాథమిక పాఠశాల ఖండవల్లి, సిద్ధవాసుదేవరావు టీచర్ ప్రాథమిక పాఠశాల కడింపాడు,ఎం.వి.వి.ఎస్ రాజేశ్వరరావు టీచర్ ప్రాథమిక పాఠశాల పెరవలి అను వారిని ముఖ్య అతిథులు ఫాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ మాదిరెడ్డి బాబుజీ రావు, కానూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు వాకలపూడి వీర్రాజు ల చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కానూరు సర్పంచ్ భావన మధు పూర్ణచందు, పెరవలి మండలం లయన్స్ క్లబ్ సెక్రటరీ సలాది ఉదయభాస్కరరావు, ట్రెజరర్ బూరుగుపల్లి రాజు, ఫాస్ట్ ప్రెసిడెంట్ కోలా సీతయ్య నాయుడు, డైరెక్టర్ ఏడిద వీర వెంకట సత్యనారాయణమూర్తి, సభ్యులు యాతం రామకృష్ణ, దేవరపు ఏడుకొండలు, అడపా బాలు, ముల్లపూడి రాజేంద్రప్రసాద్, కొమ్మిశెట్టి కృష్ణారావు, వీరమల్ల శ్రీను, తూము వెంకటనారాయణ, అనపర్తి సాంబమూర్తి, నరసింహమూర్తి, అనపర్తి సత్తిపండు, ముల్లపూడి చిన్ని తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ఈనెల 6న చలో విజయవాడ

**- చలో విజయవాడ పోస్టర్ ఆవిష్కరించిన ఎస్‌ఎఫ్ఐ ప్రతినిధులు**



**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 6వ తేదీన జరిగే ఛలో విజయవాడ కార్యక్రమం జయప్రదం చేయాలని కాకినాడ జిల్లాఉపాధ్యక్షులు సిద్దు పిలుపునిచ్చారు. స్థానిక ఆర్ఆర్‌బిహెచ్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో గురువారంపోస్టర్‌విడుదల చేశారు. ఈసందర్భంగా సిద్దు మాట్లాడుతూ... రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు రెండు సంవత్సరాలు గడుస్తున్నా విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని, గత రెండు సంవత్సరాలుగా ఫీజురీయింబర్స్‌మెంట్ ఒక్క దఫా కూడా పూర్తిస్థాయిలో విడుదలచేయలేదని విమర్శించారు. ఫీజులు కడితేనే పరీక్షలకు అనుమతి ఇస్తామని యాజమాన్యాలు తేల్చిచెప్పడంతో ఫీజులు చెల్లించేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు అప్పులపాలౌతున్నారని అవేదన వ్యక్తంచేశారు. యువగళం పాదయాత్రలో నేటి విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ గత ప్రభుత్వం తీసుకొచ్చిన జిఓ నెంబర్ 77 ను రద్దు చేసి పీజి ఎక్కడ చదువుకున్నా... ఫీజులు చెల్లిస్తామని, దీనిని అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లో అమలు చేస్తామని చెప్పి ఇప్పుడు నోరు మెదపడం లేదన్నారు. సంక్షేమ వసతి గృహాలు సమస్యలకు నిల యాలుగా ఉన్నాయని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలను పెంచాలని, హాస్టళ్ళ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని యూనివర్శిటీలో ఖాళీగా ఉన్న విసి, అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలని విద్యార్థులందరికి ఉచిత బస్‌పాస్‌లు ఇవ్వాలని పాఠశాల, జూనియర్ కళాశాలల్లో విద్యార్థి సంఘాలకు ప్రవేశాన్ని నిషేదిస్తూ ఇచ్చిన ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని,గొల్లప్రోలు జూనియర్ కళాశాలకు శాశ్వత భవనం నిర్మించాలని, ఉప్పాడ కొత్తపల్లి మండలంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని తదితర సమస్యల పరిష్కారం కోసం జరిగేచలోవిజయవాడ కార్యక్రమంలో విద్యార్థులం దరూ పాల్గొని జయప్రదం చేయాలన్నారు. పోస్టర్ ఆవిష్కరించిన వారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా గర్ల్స్ కన్వీనర్ జి చిన్ని, నాయకులు సుకుమార్, కరుణాకర్, లక్ష్మణ్, దుర్గాజీ, తదితరులు పాల్గొన్నారు.

## కొబ్బరి మొక్కలు పెంపకం ద్వారా అధిక ఆదాయం

**- ఆసక్తి గల రైతులు ముందుకు రండి**
**- ఎంపీడీవో యాదగిరిశ్వరరావు**



**రాజవొమ్మంగి, మేజర్‌న్యూస్ :** ఏజెన్సీలో గిరిజన రైతులు కొబ్బరి మొక్కలు పెంచడం ద్వారా కుటుంబానికి జవనోపాధి కలిగి అధిక ఆదాయం పొందవచ్చని స్థానిక ఎంపీడీవో ఎల్ యాదిగిరేశ్వరరావు అన్నారు. గురువారందూసరపాము గ్రామానికి చెందిన తూము రాంబాబు అనే రైతుకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పంపిణీ చేసిన కొబ్బరి మొక్కలను ప్రోగ్రాం ఆఫీసర్, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి యాదగిరిశ్వరరావు, ఏపీఓ శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూమొక్కలను శ్రద్ధగా పెంచుకోవాలని పిండి మందులకు, వేసంగి కాలంలో మొక్కలకు నీరు పెట్టుటకు ఉపాధి హామీ ద్వారా నగదుఇవ్వడం జరుగుతుందని అలానే కొబ్బరి తోటలో అంతర పంటలు వేసుకుని అధిక ఆదాయం పొంద వచ్చు అన్నారు. ఆసక్తి గల రైతులు ముందుకు వస్తే ఎమ్మెల్యే శిరీష భాస్కర్, ఎంపీపీ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో నాణ్యమైన అధిక దిగుబడినిచ్చే కొబ్బరి మొక్కలు పంపిణీ చేయడం జరుగుతుంది అన్నారు. అనంతరం పంపిణీ చేసిన మొక్కలు నాణ్యతపై ఆరాతీయగా రైతు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## వాట్సప్ గవర్నెన్స్ పై ప్రజలకు అవగాహన కల్పించాలి

**- కమీషనర్ కె.శ్రీకాంత్‌రెడ్డి**



**పెద్దాపురం,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం పురపాలక సంఘంలో వాట్స ప్ యాప్ గవర్నెన్స్ గురించి ప్రజలలో అవగాహన కలిగించడం జరుగుతుందని మున్సిపల్ కమీషనర్ కె.శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. దీనిపై కమీషనర్ మెప్మా సిబ్బందితో సమావేశం నిర్వహించి, వాట్సప్ యాప్ గవర్నెన్స్ గురించి సెల్ఫ్ హెల్ప్ గ్రూప్‌లలో సమావేశం నిర్వహించి సభ్యులకు అవగాహన కల్పించడం జరుగుతుందని, దీనిని మరింత వేగంగా చేపట్టి ప్రజలకు తెలియపరచాలని కమీషనర్ సూచించారు. పెద్దాపురం పురపాలక సంఘంలో 17,482 కుటుంబాలు ఉండగా, 1056 డ్వాక్రా సంఘాలు ఉన్నాయని, ఆయా సంఘాల ద్వారా మొత్తం 10,572 కుటుంబాలు ఈ గ్రూప్‌లలో భాగంగా ఉన్నారని, వీరికి వాట్సప్ యాప్ గవర్నెన్స్‌పై అవగాహన కల్పించాలని, కమీషనర్ సూచి ంచారు. ఇప్పటివరకు 3వేల కుటుంబాలకు అవగాహన కల్పించడం జరిగిందని,రాబోయే పది రోజులలో మిగిలిన కుటుంబాలకు కూడా వాట్సప్ యాప్ గవర్నెన్స్‌పై అవగాహన కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతీ నెల 5 లేదా 6 తేదీలలో వాట్సప్ యాప్ గవర్నెన్స్‌పై సచివాలయాల పరిధిలో అవగాహన ర్యాలీ నిర్వహించి సచివాలయ సిబ్బంది ప్రతీ ఇంటిని సందర్శించి వాట్సప్ యాప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వ సేవలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని కమీషనర్ తెలిపారు.

# విద్యుత్తు అధికారుల స్పందన

**- సూర్య కథనంతో శుభ్రం చేసిన సిబ్బంది**



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో స్థానిక పాత రామాలయం వీధిలో ట్రాన్స్ఫార్మర్స్ చుట్టూ ప్రమాదకరంగా పిచ్చి మొక్కలు,తీగలు అలుముకు న్నాయి. దీనిపై ప్రముఖ సూర్య దినపత్రికలో ఆదమరిస్తే ప్రమాదమే అనే శీర్షికతో గురువారం వెలువడిన కథనానికి కొత్తపేట ఎలక్ట్రికల్ ఏ.ఈ శ్రీరామకృష్ణ స్పందించారు. వెంటనే ఆ ప్రాంతంలో ట్రాన్స్ఫార్మర్స్ చుట్టూ ఉన్న మొక్కలను సిబ్బందితో తొలగించి,శుభ్రం చేశారు. అలాగే మండలంలోని ట్రాన్స్ఫార్మర్స్, విద్యుత్ వైర్లపై ఎక్కడా పిచ్చి మొక్కలు, తీగలు లేకుండా చూడాలని లైన్ మాన్‌లను ఏ.ఈ ఆదేశించారు.

# ఎన్.వి.కె.మహాలక్ష్మి, ఎం.కృష్ణ కార్తీక్‌లకు జెఎన్టీయుకె పిహెచ్‌డి





**కాకినాడ, మేజర్ న్యూస్ :** నిపుణుల బృందం సిఫార్సు మేరకు ఎన్.వి.కె. మహాలక్ష్మి మరియు ఎం.కృష్ణ కార్తీక్‌లు సమర్పించిన సిద్ధాంత వ్యాసాలు జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందాయి. ఎన్.వి.కె.మహాలక్ష్మికు ఈసిఈ విభాగంలోను మరియు ఎం.కృష్ణ కార్తీక్‌కు కెమిస్ట్రీ విభాగంలోను పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డులు లభించాయి. ఎన్‌వికె.మహాలక్ష్మి సమర్పించిన సిద్ధాంత వ్యాసం 'డిజైన్ ఆఫ్ కన్‌ఫార్మల్ యాంటెన్నాస్ ఫర్ వెహిక్యూలర్ కమ్యూనికేషన్ అప్లికేషన్స్'ను కాకినాడలోని జెఎన్‌టియుకె యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) ఈసిఈ విభాగం ప్రొఫెసర్ డా.ఏ.మల్లిఖార్జున ప్రసాద్ ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించగా ఎం.కృష్ణ కార్తీక్ సమర్పించిన సిద్ధాంత వ్యాసం 'ఫిజికోకెమికల్, హెవీ మెటల్ అండ్ ఫెస్టిసైడ్ రెసిడ్యూ క్యారెక్టరైజేషన్ ఆఫ్ గ్రౌండ్ వాటర్ నియర్ అగ్రికల్చరల్ అండ్ ఆక్వాకల్చర్ ఏరియాస్ ఫర్ క్వాలిటీ ఎవాల్యుయేషన్'ను కాకినాడలోని జెఎన్‌టియుకె యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) కెమిస్ట్రీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.ఎస్.సత్యవేణి మరియు సూరంపాలెంలోని ప్రగతి ఇంజనీరింగ్ కాలేజీ ఆర్&డి డీన్, కెమిస్ట్రీ విభాగం ప్రొఫెసర్ డా.పి.వి.ఎస్.మాచిరాజు ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

## రంపచోడవరం ఐటీడీఏ పీవోగా స్మరణ్ రాజ్



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరం ఐటీడీఏ నూతన పిఓగా 2022 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి బచ్చు స్మరణ్ రాజ్ ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ప్రస్తుతం రంపచోడవ రం ఐటీడీఏ పీవోగా పనిచేస్తున్న కట్టా సింహాచలంను బదిలీ చేసినా, ప్రభుత్వం ఇంకా పోస్టింగ్ ఇవ్వలేదు. తెలుగు వారైన స్మరణ్ రాజ్ తెలంగాణ రాష్ట్రంలోని సిద్దిపేట జిల్లాకు చెందిన వారు కాగా, హైదరా బాద్ విద్యా నగర్‌లో ఉంటూ ఉన్నత విద్యను అభ్యసించి, ఆ తర్వాత ఐఏఎస్ అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. స్మరణ రాజ్ తండ్రి రమేష్ కుమార్ హైదరాబాదులో న్యాయవాది వృత్తిలో ఉన్నారు. 2021 సంవత్సరంలో సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి 676వ ర్యాంక్‌తో 2022 బ్యాచ్ ఐఏఎస్ అధికారిగా ఎంపికయ్యారు. స్మరణ రాజ్ ఐఐటి చెన్నైలో కెమికల్ ఇంజనీరింగ్‌లో బీటెక్ పూర్తి చేశారు. 2016లో ఒక ప్రముఖ కంపెనీలో ఉద్యోగం పొందినా, 2017 సంవత్సరంలో బ్రెయిన్ హేమరేజ్ ఆరోగ్య సమస్యలతో బాధపడి కోలుకున్న తర్వాత తల్లి నాగమణి సహాయంతో సివిల్స్ పరీక్షల్లో స్మరణ్ రాజ్ విజయం సాధించారు. తొలుత అనకాపల్లి అసిస్టెంట్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఆ తర్వాత మార్కాపురం, నూజివీడు సబ్ కలెక్టర్‌గా పనిచేసి బదిలీ అయిన స్మరణ్ రాజ్ పోస్టింగ్ కోసం ఎదురు చూసిన తర్వాత రంపచోడవరం ఐటీడీఏ పీవోగా ప్రభుత్వం పోస్టింగ్ ఇవ్వడం జరిగింది.

## NRI జూనియర్ కళాశాలలో గురుపూజోత్సవ వేడుకలు

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** గురుపూజోత్సవ వేడుకలను ఈరోజు స్థానిక సూర్య గార్డెన్స్ హాల్ నందు ఉపాధ్యాయ దినోత్స వాన్ని స్థానిక ఎన్నారై కళాశాల విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలశాల ప్రిన్సిపల్ ఇ.మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు నిర్దేశకుడు గురవేనని, తల్లిదండ్రులు మనకు జీవం ఇస్తే గురువు మాత్రం జీవితం ఇస్తారని అటువంటి గురువును మనం ఎల్లప్పుడూ స్మరించుకొని గౌరవించుకోవాలని గురువు లేని జీవితం అంధకారమని గురువు యొక్క విశిష్టతను తెలియజేసి గురువులందరినీ ఘనముగా సత్కరించి అందరికీ గురు పూజోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.విద్యార్థిని విద్యార్థులు పలు సంస్కృతి కార్యక్రమాలతో అందరినీ అలరించారు. ఈసందర్భంగా కళాశాల సీఈవో వి.తులసిరామ్ అధ్యాపక అధ్యాపకె తర సిబ్బందికి గురుపూజోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో కళాశాల ఏవో కోటేశ్వరరావు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## వెంకన్న అన్నదాన భవన నిర్మాణానికి రూ.లక్ష విరాళం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరు మల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి వకుళ మాత అన్నదాన భవన నిర్మాణా నికి గురువారం విజయవాడకు చెందిన మాదిరెడ్డి నాగ శ్రీనివాస్, ఝాన్సీరాణి దంపతులు రూ.1,01,116లు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. దాతలకు ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

# గణేష్ ఉత్సవ అన్నదానానికి జమాల్ ఖాన్ బియ్యం వితరణ



**ఎటపాక, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలంలో నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవ అన్నదానానికి ప్రముఖ ఆయుర్వేద వైద్యులు, జెకెసి ట్రస్ట్ చైర్మన్, చింతూరు టీడీపీ మండల అధ్యక్షులు మొహమ్మద్ జమాల్ ఖాన్ ఎటపాక, గుండాల గ్రామాలకు 50 కేజీల బియ్యం చొప్పున 100 కేజీల బియ్యాన్ని గురువారం గ్రామస్తులకు అందజేశారు. మతసామరస్యానికి మచ్చు తునకగా, మానవులందరూ దేవుని దృష్టిలో ఒకటేనని సోదర భావంతో అన్ని మతాలవారు సౌభ్రాతృత్వం కలిగి ఉండాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో గుండాల కమిటీ అనుములు వెంకటేష్, నాంపల్లి రమేష్, వెంకటేశ్వర్లు, రమేష్, ఎటపాక గణేష్ కమిటీ సభ్యులు మహేష్, వంశీ, సంపత్, శ్రీను, శింబు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి మారుపేరు జమాల్ ఖాన్ పనితీరు

**– గణేష్ నిమజ్జనానికి రహదారి ఏర్పాటు**



**చింతూరు, మేజర్ న్యూస్ :** జాతులు ఎన్ని ఉన్నా మతాలు వేరైనా మనమంతా ఒకటే అంటూ మతసామరస్యాన్ని చాటి చెబుతూ గణేష్ నిమజ్జనానికి శబరి నది ఒడ్డున ప్రమాదకరంగా ఉన్న మెట్ల రహదారిని జమాల్ ఖాన్ తన సిబ్బందితో మెట్ల రేవుని మరమ్మతులు చేయించి తానే స్వయంగా పనులో నిమగ్నమై శబరి నదిలో గణేశుని నిమజ్జనానికి అనుకూలంగా రహదారిని ఏర్పాటు చేశారు. కులాలు వేరైనా మతాలు వేరైనా మనమందరము ఒకటే మనమంతా మానవులమే అంటూ ప్రతి ఒక్కరిని ఆప్యాయతతో పలకరిస్తూ భక్తులకు ఆటంకం కలుగకుండా గణేష్ నిమజ్జనం శబరి నది జలాలలో నిమజ్జనం చేసేందుకు వీలుగా విద్యుత్ లైట్లను కూడా తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేసి మతసామరస్యాన్ని చాటుకున్న మహోన్నత వ్యక్తి మొహమ్మద్ జమాల్ ఖాన్. భక్తులు జారీ పడకుండా శిధిలమైన మెట్ల రేవును తానే దగ్గరుండి సిబ్బందితో వెట్ మేక్స్ తెప్పించి రహదారిని కల్పించడం పట్ల శబరి ఒడ్డు గణేష్ యూత్. సినిమా హాల్ గణేష్ యూత్, ఎర్రంపేట గణేష్ యూత్ జమాల్ ఖాన్‌కు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.కే.రియాజ్, షాజహాన్, సమీర్, అబ్రార్ ఖాన్, గఫర్ ఖాన్, పి.సాల్మన్ రాజు, సెక్రటరీ సిహెచ్.గంగరాజు, కరెంట్ గణేష్, ప్రసాద్ పాల్గొన్నారు

## సామాజిక ఆర్థిక రంగాల్లో పురోగతి సాధించాలి



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** స్థానిక సంస్థలు సామాజిక ఆర్థిక రాజకీయ రంగాల్లో పురోగతి సాధించినప్పుడే అనుకున్న లక్ష్యాలు సాధించగలమని ఎంపీపీ కుండా అన్నపూర్ణ, ఎంపీడీవో బి.కే.ఎస్. ఎస్. వెంకట్ రామన్‌లు అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయితీ అడ్వాన్స్ ఇండెక్స్‌పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానంగా పంచాయితీలలో జరుగు తున్న అభివృద్ధి కార్యక్రమాలు, శానిటేషన్, మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాల అమలు స్థితిగతులు వంటి అంశాలపై సమగ్రంగా సమీక్షించి ఇండెక్స్ ప్రకారం ప్రతి పంచాయితీ యొక్క పురోగతి స్థాయిని పరిశీలించి, వెనుకబడిన పంచాయితీలపై ప్రత్యేక దృష్టి సారించాలని నిర్ణయించారు. పంచాయితీ అడ్వాన్స్ ఇండెక్స్ ద్వారా గ్రామాల అభివృద్ధి స్థాయిని క్రమం తప్పకుండా పర్యవేక్షించడం వలన పారదర్శకత పెరిగి, ప్రజలకు మెరుగైన సేవలు అందిం చగలమని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మెర్ల రాము, ఎంపీటీసీలు,మండల స్థాయి అధికారులు,కార్యదర్శులు పాల్గొన్నారు.

## రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ అన్నపూర్ణకు అభినందనల వెల్లువ

**– కూటమి పార్టీ సీనియర్ నాయకులు**

**వాసంశెట్టి సత్యంను మర్యాదపూర్వకంగా కలిసిన డైరెక్టర్**



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** రామచంద్రపురం నియోజకవర్గం నుంచి రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్‌గా ఎన్నికైన పెంకే అన్నపూర్ణకు పలువురు అభినందనలు తెలియజేశారు. బీసీ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెంకే సాంబశివరావు సతీమణి పెంకే అన్నపూర్ణను రాష్ట్ర నాటక అకాడమీ చైర్మన్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ మేరకు గురువారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యంను మర్యాదపూర్వకంగా కలిసి అన్నపూర్ణ దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సిఫారసు మేరకు తనను డైరెక్టర్‌గా నిర్మించారని కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్ అన్నపూర్ణకు సత్యంతో పాటు మార్కెట్ యార్డ్ కమిటీ వైస్ చైర్మన్ దడాల నాగార్జున, పలువురు కూటమి పార్టీ నాయకులు పుష్పగుచ్ఛాలతో అభినందనలు తెలిపారు.

## కె.కె.జె.చక్రవర్తికి జెఎన్టీయుకె పిహెచ్‌డి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** నిపుణుల బృందం సిఫార్సు మేరకు కె.కె.జె.చక్రవర్తి సమర్పించిన సిద్ధాంత వ్యాసం జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందింది. కె.కె.జె. చక్రవర్తికి ఫిజిక్స్ విభాగంలో పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు లభించింది. కె.కె.జె. చక్రవర్తి సమర్పించిన సిద్ధాంత వ్యాసం 'రోల్ ఆఫ్ నానోమెటీరియల్స్ ఇన్ డీలింగ్ విత్ కరోనా వైరస్ అండ్ నానోమెటీరియల్స్ టాక్సిసిటీ బై సిమ్యులేషన్స్ ఆఫ్ బయో–నానోసెన్సర్స్' ను భీమవరంలోని శ్రీ విష్ణు ఇంజినీరింగ్ కాలేజ్ ఫర్ విమెన్ ఫిజిక్స్ విభాగం ప్రొఫెసర్ డా.పి.ఎస్. బ్రహ్మానందం మరియు కాకినాడలోని జెఎన్‌టియుకె యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) ఫిజిక్స్ విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ డా.పి.దక్షిణామూర్తి ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

# క్రైస్తవులకు అండగా వైఎస్సార్ సీపీ..!

**– వైఎస్సార్‌సీపీ స్టేట్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు బొల్లవరపు జాన్ వెస్లీ**
**– అమలాపురం ప్రెస్‌క్లబ్‌లో**
**వైఎస్సార్‌సీపీ క్రిష్టియన్ మైనార్టీ సెల్ సమావేశం**



**అమలాపురం, మేజర్ న్యూస్ :** క్రైస్తవులకు వైఎస్సార్‌సీపీ ఎప్పుడూ అండగా ఉంటూ వారి హక్కుల పరిరక్షణకు పోరాటం చేస్తుందని వైఎస్సార్‌సీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు బొల్లవరపు జాన్ వెస్లీ అన్నారు. అమలాపురం ప్రెస్‌క్లబ్ భవనంలో గురువారం అంబేడ్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ సీపీ క్రిష్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షురాలు ఈదా సంధ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు జాన్ వెస్లీ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ బలోపేతానికి గ్రామాల్లో ఉన్న క్రిష్టియన్ మైనార్టీ సెల్ నాయకులు కృషిచేయాలని సూచించారు. క్రమశిక్షణ కలిగిన నాయకులుగా ఉండడంతోపాటు పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై విశ్వాసాన్ని ఉంచి పార్టీను ముందుకు తీసుకెళ్లాలన్నారు. అదేవిధంగా క్రైస్తవులకు వైఎస్సార్‌సీపీ ఎప్పుడూ అండగా ఉందని, రాబోయే రోజుల్లో పార్టీని అధికారంలోకి తీసుకువచ్చే విధంగా అంతా కృషిచేయాలని సూచించారు. కష్టపడ్డవారికి పార్టీలో ఎప్పుడూ సరైన గుర్తింపు లభిస్తుందని, దానికి అనుగుణంగా ఇప్పుడు గ్రామస్తాయిలో చిన్న కార్యకర్తగా ఉన్నమీరు రేపన్నాక నియోజకవర్గ నాయకునిగా ఎదిగే అవకాశాలున్నాయని తెలిపారు. జిల్లా వైసీపీ అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి క్రైస్తవుల సమస్యలను పరిష్కరించే విధంగా అందుబాటులో ఉంటారని జాన్‌వెస్లీ అన్నారు. ఆయన సూచనలతో జిల్లాలో జరిగే కార్యక్రమాలకు అంతా హాజరై పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

జిల్లా అధ్యక్షురాలు ఈద సంధ్య మాట్లాడుతూ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ ద్వారా క్రైస్తవుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని తెలిపారు. స్టేట్ మైనార్టీ సెల్ జనరల్ సెక్రటరీ, తాళ్లరేవు జడ్పీటీసీ సామ్యూల్ సాగర్, స్టేట్ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు కుండా జాన్ వెస్లీ, అమలాపురం మండల కోఆప్షన్ సభ్యుడు మొసలి స్పర్జన్ రాజు, అల్లవరం మండల కోఆప్షన్ మెంబర్ పల్లి జేమ్స్ రాజు, కొత్తపేట నియోజకవర్గ ఇంచార్జ్ సుందర విజయం, ముమ్మిడివరం నియోజకవర్గ ఇంఛార్జ్ సునీల్ శాస్త్రి, జిల్లా కమిటీ నాయకుడు కుంచే సత్యనారాయణ (పేతురు), మాజీ జిల్లా అధ్యక్షుడు కనపాల బాబూరావు, అల్లవరం అయినవిల్లి మండల అధ్యక్షుడు పేరూరి రత్నంరాజు, పినిపే జయరాజు, పాకా జాన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి నిధులతో కళాశాల ప్రహరీ గోడ నిర్మాణం



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఉపాధి హామీ పథకం నిధులతో ప్రహరీ గోడ నిర్మించడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ హైస్కూల్, జూనియర్ కళాశాల ప్రాంగణంలో ప్రహరీ గోడ పనులకు ప్రాజెక్ట్ అధికారి కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ స్థానిక ప్రభుత్వ హైస్కూల్‌కు, జూనియర్ కళాశాల ప్రాంగణంలో సుమారు 350 మీటర్ల ప్రహరీ గోడ నిర్మాణానికి 25 లక్షల రూపాయల వ్యయంతో ఉపాధి హామీ పథకం నిధులతో ఈ ప్రహరి గోడ నిర్మించడం జరుగుతుందన్నారు. క్వాలిటీతో త్వరితగతిన పనులు ప్రారంభించి ప్రహరీ గోడ పనులు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం ఎంపీపీ బంధం శ్రీదేవి, జడ్పీటిసి సభ్యురాలు పండా వెంకటలక్ష్మి, ఎంపీటీసీ కుంజం వంశీ, హైస్కూల్ చైర్మన్ దుమంతు సుందర్ సింగ్, తాసిల్దార్ బాలాజీ, డిప్యూటీ ఎంపీడీవో వై.రాజబాబు, డిప్యూటీ ఇంజనీర్ భవానీ, ఎఈ ప్రదీప్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.కృష్ణ, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, పద్మావతి, పురోహితులు అద్దంకి వెంకటేశ్వరరావు, శశాంక్ శర్మ పాల్గొన్నారు.

## రాష్ట్ర శాసనసభ్యులు స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడుకు జన్మదిన శుభాకాంక్షలు

**– అన్నవరం దేవస్థానం చైర్మన్ ఐ.వి.రోహిత్, ఈవో వీర్ల సుబ్బారావు**





**అన్నవరం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర శాసనసభ్యులు స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పుట్టినరోజు సందర్భంగా కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం దేవస్థానం చైర్మన్ ఐ.వి.రోహిత్, దేవస్థానం కార్యనిర్వహణ అధికారి వీర్ల సుబ్బారావు, నర్సీపట్నంలో స్పీకర్ స్వగృహంలో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వేద పండితులు అయ్యన్నపాత్రుడు దంపతులకు వేద ఆశీస్సులతో ఆశీర్వదించారు. అనంతరం అన్నవరం దేవస్థానం చైర్మన్ ఐ.వి.రోహిత్, ఈవో వీర్ల సుబ్బారావు పూలమాలతో, దుశ్శాలువలతో సత్కరించి శ్రీ సత్యదేవుని చిత్రపటం, ప్రసాదం అందజేశారు.

## సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు తీసుకోనున్న దూసరపాము వాసి

**– మండలానికి చెందిన లక్ష్మణరావుకు అరుదైన గౌరవం**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డ్స్ లోమండలంలోని దూసరపాము గ్రామానికి చెందిన కనిగిరి లక్ష్మణ రావు సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవం,డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణ జయంతిని పురస్కరిం చుకొని విజయవాడలో సీఎం చంద్రబాబు చేతులు మీదగా ఉత్తమ అవార్డు తీసుకోవడం జరుగుతుందని లక్ష్మణరావు స్నేహితులు, కుటుంబ సభ్యులుతెలిపారు. కాకినాడ పి ఆర్ కాలేజీలో కామర్స్ లెక్చరర్ గా లక్ష్మణ్ రావు పని చేస్తున్నారు. ఉపాధ్యాయులకు మొదటిసారిగా ఇంటర్వ్యూలు కూడా పెట్టి ఉత్తమమైన ఉపాధ్యాయులను పారిదర్శకంగా ఎంపిక చేయడం జరిగింది. దీనికి సంబంధించి కామర్స్ విభాగంలో లక్ష్మణ్ రావు ఉత్తమ అధ్యాపకులుగా ఎంపిక కాబడ్డారు. ఈనెల 5వ తారీఖున విజయవాడలో జరుగు గురుపూజ దినోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అవార్డును తీసుకొనున్నారు. లక్ష్మణరావు 2013వ సంవత్సరంలో రంపచోడవరం గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో లెక్చరర్ గా తన ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించి 10 సంవత్సరాలు రంపచోడవరం పరిసర ప్రాంత విద్యార్థులకు ఎన్నో సేవలు అందించి ఎందరో మన్ననలు పొంది 2021 సంవత్సరంలో కాకినాడ పీఆర్ కాలేజీ కు బదిలీ పై వెళ్లారు. ప్రస్తుతం కాకినాడ పీఆర్ కాలేజీలో కామర్స్ హెచ్ ఓడిగా గత నాలుగు సంవత్సరాలుగా సేవలందిస్తున్నారు.లక్ష్మణ్ రావు 42 ప్రచురణలు, నాలుగు పుస్తకాలు , రెండు పేటెంట్లు ప్రచురించారు. ఈ అవార్డుకు ఎంపికైనందుకు కళాశాల వాతావరణం ఒక పండుగను తెరిపించింది. లక్ష్మణరావు కు ఈ అరుదైన గౌరవం దక్కడంతో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కందుల ఆంజనేయులు,సహస్ర అధ్యాపకులు, దూసరపాము, రాజవొమ్మంగి గ్రామానికి చెందిన స్నేహితులు, కుటుంబ సభ్యులు అభినందించారు.

## సిఐ వైఆర్‌కె శ్రీనివాస్ పర్యవేక్షణలో గణేష్ నిమజ్జనాలు

**– దగ్గరుండి గణేష్ నిమజ్జనాలు చేయించిన జగ్గంపేట ఎస్సై టి.రఘునాధరావు**



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేటలో స్థానిక పుష్కర కాలువలో గణేష్ నిమజ్జనాలు భారీగా జరిగాయి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనల జరగకుండా ఎప్పటికప్పుడు పోలీసులు బందోబస్తు చేపడుతున్నారు. గురువారం జరిగిన గణేష్ నిమర్జనాలు సిఐ వై ఆర్ కె శ్రీనివాస్ పర్యవేక్షణలో, ఎస్సై టి రఘునాధరావు దగ్గరుండి నిమ జ్జన కార్యక్రమాలు జరిగాయి. గణేష్ నిమజ్జనాలు జరిపే భక్తులకు తగిన సూచనలు సిఐ సూచించారు. గురువారం 9 వ రోజు కాబట్టి నిమర్జనాలు భారీగానే జరిగాయి,, వచ్చే శనివారం 11వ రోజు కాబట్టి ఎక్కువ నిమజ్జనాలు జరుగుతాయి. అందువలన మరింత బందోబస్తును ఏర్పాటు చేస్తామని సిఐ వై ఆర్ కె తెలిపారు.

## మండలంలో ఘనంగా వినాయక నిమజ్జాలు

**– గంగమ్మ చెంతకు గణేశుడు**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని 9 రోజుల పాటు భక్తులుచే పూజలు అందుకొన్న బొజ్జ గణపతిని 9వ రోజున తల్లి గంగమ్మ చెంతకు చేర్చడం జరిగింది. రాజవొమ్మంగి, జడ్డంగి తదితర ప్రాంతాలలో గణేష్ నిమజ్జాలు ఘనంగా నిర్వహించారు. రాజవొమ్మంగి 99 బిల్డింగ్స్ గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాగణపతి, శాంతినగర్,నూకలమ్మ వీధి, విద్యానగర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన గణపతిని గురువారం సింగంపల్లి, వట్టిగడ రిజర్వాయర్ కాలువ మడేరు వాగులో నిమజ్జం చేయడం జరిగింది.99 బిల్డింగ్స్ గణేష్ యూత్ ఏర్పాటు చేసిన చిన్నారులు కోలాటం (పైడా లక్ష్మి, కుమారి)గణేష్ ఊరేగింపులో ప్రత్యేక ఆకర్షణంగా నిలిచింది. అలానే బాజా, భజంత్రీలు, భారీ స్థాయిలో బాన సంచాలు పేల్సి,డీజే సౌండ్లతో ఆ మహాగణపతిని గ్రామ పుర వీధిలో ఊరేగించుకుంటూ నిమజ్జనం చేయడం జరిగింది. గణేష్ ఆలయ కమిటీ, ఉత్సవ కమిటీ సభ్యులుభక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఆలయ, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, అధిక సంఖ్యలో మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా గణేష్ ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గొల్లపూడి పెద్దిరాజు, బొద్దిరెడ్డి త్రిమూర్తులు, మద్దేపల్లి చిన్నారావు, ముప్పన సావిత్రి, బి వి ఎస్ ఎన్ గుప్తా,జట్టు మధు, గుర్రం సాయి,కర్రీ రాజు బాబు, గణేష్ ఆలయ కమిటీ, ఉత్సవ కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో మహిళలు, చిన్నారులు వున్నారు.

## వేల కిచెన్ గార్డెన్లు ఉండగా... విత్తనాలు దండగ

**– కొద్దిమంది అధికారుల ఆన్లైన్ మోసం..**
**ఐసిఆర్‌పిలకు అదనపు టార్గెట్ శాపం**
**– చిరుధాన్యాలు కూరగాయల విత్తనాలే లేవు**
**పెరటి ఉద్యానవనాలు ఎలా సాధ్యం**
**– పెరవలి మండల వ్యాప్తంగా సుమారు తొమ్మిది వేల కిచెన్ గార్డెన్‌లు ఉన్నట్లు యాప్‌ల ద్వారా రికార్డు**
**– ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, వ్యవసాయ సిబ్బంది, డ్వాక్రా సిబ్బంది సాయంతో కొద్దిమంది అధికారుల ఆన్లైన్ మోసం**



**పెరవలి,మేజర్‌న్యూస్ :** పెరవలి మండల వ్యాప్తంగా సుమారు తొమ్మిది వేల పెరటి ఉద్యానవనాలు పెంచుతున్నట్లు అధికారులు కిందిస్థాయి సిబ్బందితో ఆన్లైన్లో అప్లోడ్ చేయించిన వైనం తెలిసి ప్రజలు అవాక్కవుతున్నారు. కిచెన్ గార్డెన్‌లు పెంచ˘డం ద్వారా తమ కూరగాయలు తామే పండించుకున్నట్లు తాము తినగా మిగిలినవి అమ్ముకుంటున్నట్లు అధికారుల ఒత్తిడితో యాప్ లలో అప్లోడ్ చేసిన ప్రకృతి వ్యవసాయ వాలంటీర్లు, డ్వాక్రా, వ్యవసాయ సిబ్బంది కనికట్టు మాయాజాలం చూసి ప్రజలు ఆశ్చర్యంతో నోరు వెళ్ళబెడుతున్నారు. వివరాల్లోకి వెళితే పెరవలి మండల వ్యాప్తంగా సుమారు తొమ్మిది వేల మంది తమ ఇంటి పెరట్లో కిచెన్ గార్డెన్ పద్ధతిలో చిరుధాన్యాలు కూరగాయలు పండిస్తున్నట్లు పెరటి ఉద్యానవనాలు పెంచుతున్నట్లు యాప్‌ల ద్వారా ఫోటోలు తీసి అప్లోడ్ చేస్తున్న వైనం చూసి ప్రజలు అవాక్కవుతున్నారు.

# సెప్టెంబర్ 10న రాజమహేంద్రవరం లో రెడ్ రన్ మారథాన్

**– హెచ్ఐవీ/ఎయిడ్స్ అవగాహనకు విద్యార్థుల సందేశం**




**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ & మేజిస్ట్రేట్ ఆమోదంతో, జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ & టిబి కార్యాలయం ఆధ్వర్యంలో "రెడ్ రన్ మారథాన్ – 5 కి.మీ." కార్యక్రమం 2025 సెప్టెంబర్ 10వ తేదీ ఉదయం 6.00 గంటలకు రాజమహేంద్రవరం వై-జంక్షన్ నుండి ×ూఖజూచీ ఆలయం వరకు నిర్వహించనున్నట్లు జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ & టిబి అధికారి ఎన్. వసుందర తెలియ చేశారు.

గురువారం డిఏఎల్ టి కార్యాలయంలో సమన్వయ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డా ఎన్ వసుంధర మాట్లాడుతూ, రెడ్ రిబ్బన్ కార్యక్రమం ద్వారా ఎయిడ్స్ పై ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకుని వెళ్ళడం జరుగుతుందని పేర్కొన్నారు. అందులో భాగంగా ఈ మారథాన్‌లో కాలేజీ విద్యార్థులు, చీూ, ==జ వాలంటీర్లు పాల్గొని హెచ్ఐవీ/ఎయిడ్స్ అవగాహన పై ప్రజలకు సందేశాన్ని అందించనున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో సమన్వయ శాఖల అధికారులు భాగస్వామ్యం అవ్వాలని కోరారు. సెప్టెంబర్ 10 వ తేదీ ఉదయం 6 గంటలకి వై-జంక్షన్ , నందం గాని జంక్షన్ , కంబళ్ చెరువు , దేవి చౌక్, గోకవరం బస్టాండ్ , మున్సిపల్ ఆఫీస్ , పుష్కర ఘాట్ , గోదావరి బండ్ , ×ూఖజూచీ ఆలయం వరకు ఈ మారథాన్ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ , ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొననున్నట్లు తెలిపారు. మారథాన్ విజయవంతం కావడానికి పోలీసు శాఖ ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకోవాలనీ కోరారు.

## మంత్రి కందుల దుర్గేష్ కృషితో త్వరలోనే కానూరు

**– ఉసులుమర్రు రహదారి నిర్మాణ పనులు**
**– మంత్రి కందుల దుర్గేష్ ఆదేశాలతో**
**రూ.3 కోట్లతో దెబ్బతిన్న రహదారికి మరమ్మత్తులు**
**– ఇప్పటికే సంబంధిత రహదారి నిర్మాణ ప్రతిపాదనలు**
**ప్రభుత్వం అంగీకరించిందని తెలిపిన మంత్రి దుర్గేష్**



**పెరవలి, మేజర్ న్యూస్ :** మంత్రి కందుల దుర్గేష్ కృషితో తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలంలోని కానూరు నుండి ఉసులుమర్రు వరకు దెబ్బతిన్న 2 కి.మీ రహదారి పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. రూ. 3 కోట్లతో చేపట్టే ఈ పనులు త్వరితగతిన పూర్తి చేసి ఎలాంటి ఆటంకం లేకుండా ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి కందుల దుర్గేష్ బుధవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ఇప్పటికే సంబంధిత సీసీ రోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదనలు ఆమోదం పొందాయని, ఇప్పటికే పనులు ప్రారంభించామని.. వర్షాభావ పరిస్థితుల వల్ల పనులు ఆలస్యం అయ్యాయని మంత్రి దుర్గేష్ వివరించారు. వీలైనంత త్వరగా పనులు తిరిగి ప్రారంభించి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజల శ్రేయస్సే తమకు ముఖ్యమని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. త్వరలోనే నియోజకవర్గంలో మరిన్ని రహదారుల నిర్మాణాన్ని చేపడతామని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.

## కృషి, పట్టుదలతో విజయం సాధించిన లక్ష్మీ లావణ్యకు కలెక్టర్ అభినందనలు



**తాళ్లపూడి, మేజర్ న్యూస్ :** అన్నదేవర పేట గ్రామానికి చెందిన దివ్యాంగురాలు ఆకుల లక్ష్మీ లావణ్య ఇటీవల 10వ తరగతి వార్షిక పరీక్షల్లో 500 మార్కులలో 345 మార్కులు (69%) సాధించి మొదటి శ్రేణిలో ఉత్తీర్ణత సాధించిందని పేర్కొంటూ, జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ఆమె ఇంటికి గురువారం స్వయంగా వెళ్లి అభినందించారు. ఆగస్టు 11 న బొమ్మూరు కలెక్టరేట్ లో లావణ్య లక్ష్మీ కలెక్టర్ పి. ప్రశాంతిని కలిసినప్పుడు, ఆమె "మీ ఇంటికి వస్తా" అని చెప్పిన మాటను కలెక్టర్ గుర్తుంచుకుని, గురువారం తాళ్లపూడి మండలం పరిధి లో పర్యాటనలో భాగంగా లావణ్య లక్ష్మీ ఇదే గ్రామంలో ఉండడం గుర్తుకు వొచ్చి ఆమె ఇంటికి వెళ్లి లావణ్య లక్ష్మీనీ, ఆమె కుటుంబ సభ్యులను, గ్రామ ప్రజలను ఆశ్చర్యానికి గురి చేశారు. కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ, కృషి మరియు పట్టుదల ఉంటే ఏ రంగంలోనైనా విజయం సాధించ వచ్చని, అందుకు దివ్యాంగురాలు లక్ష్మీ లావణ్య ప్రత్యక్ష నిదర్శనం అని అన్నారు. లావణ్య లక్ష్మీ మాట్లాడుతూ, కలెక్టర్ తన ఇంటికి స్వయంగా వచ్చి ఆశ్చర్యానికి గురి చేసినందుకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.

# నర్సింగ్ విద్యార్థులకు ఉద్యోగ నైపుణ్యతపై అవగాహనా సదస్సు







**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** కాకినాడ రూరల్, శశికాంత్‌నగర్‌లో గల ఆదిత్య నర్సింగ్ కాలేజ్ నందు గురువారం ఉదయం నర్సింగ్ విద్యార్థులకు ఉద్యోగనైపుణ్యతపై అవగహనా సదస్సును ఆదిత్య విద్యా సంస్థల ఛైర్మన్ డా. ఎన్. శేషారెడ్డి మరియు డైరెక్టర్ డా.ఎన్.సుగుణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సదస్సులో హైదరాబాద్ డాల్ఫిన్‌టెక్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ నర్సింగ్ ట్రైనింగ్ సెంటర్ నుండి ట్రైనింగ్ డైరెక్టర్ లక్ష్మీరావు హాజరై నర్సింగ్ విద్యార్థులకు ఉద్యోగ నైపుణ్యతపై చక్కని అవగహన కల్పిస్తూ మన దేశంలో కార్పొరేట్ హాస్పిటల్లో మరియు జర్మనీ, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, యు.కె., మిడిలీస్ట్ దేశాల హాస్పిటల్స్‌లో ఉద్యోగాలు సాధించడానికి కావలసిన శిక్షణను తమ సంస్థ ద్వారా అందిస్తామని దానికి సంబంధించిన విధి విధానాలను వివరించారు. ప్రతి విద్యార్థిని యొక్క ఆలోచనలను వ్యక్తిగతంగా అడిగి తెలుసుకుని వారి భవిష్యత్తుకు మంచి తర్ఫీదునిచ్చి తోడ్పడతామని తెలియజేసారు.

కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ట్రైనింగ్ డైరెక్టర్ లక్ష్మీరావు మరియు ట్రీనిటీ డైరెక్టర్ రిక్కీ గూటమ్, రిటైర్డ్ కర్నల్ డా.ఎస్.బి.రావు, కాకినాడ జి.జి. హెచ్ నర్సింగ్ కాలేజ్ రిటైర్డు ప్రిన్సిపాల్ సుగుణ, ఆదిత్య కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపల్ ఎన్.సంధ్యారాణి మరియు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. చివరిగా కార్యక్ర ్మానికి హాజరైన ప్రతి ఒక్కరికి లక్ష్మీరావు కృతజ్ఞతలు తెలియజేసారు.

## "స్వరరాగసుధ" సప్త వాయిద్య సమ్మేళనానికి విశేష స్పందన..

**– కాకినాడ సూర్య కళామందిరంలో ఘనంగా ముగిసిన 131వ గణపతి సంగీత హరికథా నాటక మహోన్నతవాలు..**




**కాకినాడ, మేజర్‌న్యూస్ :** ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 04వ తేదీ వరకు శ్రీరామ సమాజం ఆధ్వర్యంలో కాకినాడ సూర్య కళామందిరంలో 131వ గణపతి సంగీత హరికాథా నాటక మహోన్నతవాలు ఘనంగా ముగిసాయి. చివరి రోజు గురువారం సాయంత్రం "స్వరరాగసుధ" సప్త వాయిద్య సమ్మేళనం ఆహుతులను అలరించింది. ఈ సప్త వాయిద్య సమ్మేళనంలో విద్వాన్ విష్ణు భట్ల శ్రీరామచంద్రమూర్తి –వైలన్, విద్వాన్ భైరవభట్ల సుబ్రహ్మణ్య శర్మ – వేణువు, విద్వాన్ కొక్కొండ సూర్య సుబ్రహ్మణ్యం–వీణ, విద్వాన్ బందరు వీరబాబు– క్లారినెట్, విద్వాన్ కోటిపల్లి సూరిబాబు– మృదంగం, అనిపిండి అనిల్ కుమార్– ఘటం, విద్వాన్ తెలుగు పవన్ కుమార్ – కంజీర తమ వాయిద్యం నైపుణ్యంతో అనేక కీర్తనలతో భక్తులను, సంగీత అభిమానులను ఆకట్టుకున్నారు.

## వచ్చే ఏడాది మార్చి వరకు సికింద్రాబాద్‌కు ప్రత్యేక రైలు సర్వీసులు పొడిగింపు

**– ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ వెల్లడి**



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కాకినాడ – సికింద్రాబాద్ మధ్య నడుస్తున్న ప్రత్యేక రైలు సర్వీసులను వచ్చే ఏడాది మర్చి వరకు పొడిగించడంతో పాటు అదనంగా మరో ప్రత్యేక రైలు సర్వీస్‌ని కేటాయించినట్లు కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ వెల్లడించారు. గురువారం కాకినాడలో ఆయన మాట్లాడుతూ కాకినాడ పరిసర ప్రాంతాల ప్రజల విజ్ఞప్తి మేరకు సికింద్రాబాద్‌కు నడుస్తున్న ప్రత్యేక రైల్వే సర్వీస్‌లను మరికొంత కాలం పొడిగించాలని కోరుతూ ఈ ఏడాది జూన్ 19న దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌కు లేఖ రాయడం జరిగిందన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన అధికారులు ప్రస్తుతం వారానికి మూడు రోజులు కాకినాడ నుండి లింగంపల్లి వరకు నడుస్తున్న ప్రత్యేక రైలుతోపాటు అదనంగా ప్రతి శనివారం కాకినాడ నుండి చర్లపల్లికి ప్రత్యేక రైలు సర్వీస్‌ను కేటాయించినట్టు తెలిపారు. ఈ రెండు ప్రత్యేక రైలు సర్వీసులు వచ్చే ఏడాది మార్చి వరకు కొనసాగుతాయన్నారు. దీనికి సంబంధించి రైల్వే శాఖ అధికారుల నుండి సమాచారం వచ్చిందని, ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కోరారు.

## త్వరలో గండేపల్లి గ్రామం మోడల్ విలేజ్‌గా తీర్చిదిద్దేందుకు సన్నాహాలు

**– టిడిపి మండల అధ్యక్షుడు పోతుల మోహనరావు**



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** అతి త్వరలో గండేపల్లి గ్రామం మోడల్ విలేజ్‌గా తీర్చిదిద్దేందుకు సలహాలు జరుగుతున్నాయని గండేపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతుల మోహనరావు తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక పాత పంచాయతీ కార్యాలయం ఆవరణలో తాసిల్దార్ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి మోహన్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గండేపల్లి గ్రామం మోడల్ విలేజ్ గా తీర్చిదిబ్బేందుకు స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని దానికి ఎమ్మెల్యే నెహ్రూ సుముఖంగా ఉన్నట్లు తెలియజేశారు. అంతేకాకుండా కూటమి ప్రభుత్వం వచ్చి 14 నెలలోనే సూపర్ సిక్స్ సూపర్ సక్సెస్ అన్నట్లు తినే హామీలను నెరవేర్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుకి దక్కుతుందన్నారు. అందులో భాగంగానే స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ నిర్వహణ జరుగుతుందన్నారు తద్వారా వ్యాసం తీసుకునే విధానం అనంతరం పి.ఆర్ కోడ్ ద్వారా తెలుసుకోవచ్చు అని ఆయన అన్నారు. అనంతరం లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు అందించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కర్రీ చంద ్రరావు, తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది. టిడిపి నాయకులు బొల్లం రెడ్డి రామకృష్ణ, ఎలా మాటి కాశి, రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేయటమే ఉల్లాస్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం

**– పెరవలి మండల స్థాయి ఉల్లాస్ అక్షర ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న వయోజన విద్య నోడల్ ఆఫీసర్**



**పెరవలి, మేజర్ న్యూస్ :** నిరక్షరాశులను అక్షరాస్యులుగా చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం తీసుకొచ్చిన కార్యక్రమమే ఉల్లాస్ అక్షరాంధ్ర కార్యక్రమం అని ఉల్లాస్ నోడల్ ఆఫీసర్ వయోజన విద్య వెంకటరావు రెడ్డి అన్నారు. సెప్టెంబర్ 4వ తేదీ గురువారం తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఉల్లాస్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న వెంకటరావు రెడ్డి సభకు హాజరైన వారిని ఉద్దేశించి మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లాలో 3100 మంది నిరక్షరాస్యులు ఉన్నారని గుర్తించడం జరిగిందని వారందరినీ అక్షరాస్యులుగా చేయాలని ప్రభుత్వం సంకల్పించి ఉల్లాస్ కార్యక్రమాన్ని తీసుకువచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 310 మంది ఉల్లాస్ స్వచ్ఛంద టీచర్లను గుర్తించామని వారందరికీ ఈరోజు సమావేశంలో ఈ కార్యక్రమం పై అవగాహన మరియు శిక్షణ కల్పిస్తామని అన్నారు. ఒక్కొక్కరు పదిమంది వయోజనులను గుర్తించి వారికి తగు శిక్షణ ఇచ్చి అక్షరాస్యులుగా చేయటమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ 310 మందిని ఎన్ఆర్ఈజెస్ ఫీల్డ్ అసిస్టెంట్లు, డ్వాక్రా వివోఏలు నుండి ఎంపిక చేసాము అన్నారు. వీరు సమాజంలో అందరికీ జీవితకాల అభ్యాసన అవగాహన కల్పిస్తారని అదేవిధంగా ఆన్లైన్ మోసాలు, బెట్టింగ్ యాప్ల మోసాలు, గుర్చి వివరిస్తారు తగిన అవగాహన కల్పిస్తారు అని అన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న పెరవలి మండల పరిషత్ అధ్యక్షులు కార్చెర్ల సీతారాం ప్రసాద్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని అంటారని కానీ అక్షర దానం కూడా గొప్పదని ఈ అక్షరధాన యజ్ఞంలో పాల్గొనే వాలంటీర్లు నిరక్షరాస్యతను పారద్రోలాలని పిలుపు ఇచ్చారు. పెరవలి మండల జనసేన పార్టీ అధ్యక్షులు పిప్పర రవికుమార్ మాట్లాడుతూ సోషల్ మీడియా పట్ల జాగ్రత్తగా ఉండాలని అవసరమైన మేరకే సోషల్ మీడియాని వినియోగించాలని సోషల్ మీడియా ద్వారా జరిగే ఆన్లైన్ మోసాలకు బలి కావద్దని హితవుపలికారు. కూటమి ప్రభుత్వం ఎంతో ముందు చూపుతో నియమించిన ఈ విద్యా వాలంటీర్లకు వేతనం లేకపోయినా పదిమందికి అక్షర దానం కల్పించే అవకాశం ఇచ్చిందని దాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండల తెదేపా అధ్యక్షుడు అతికాల కృష్ణమ్మ మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధం, స్వచ్ఛ్ ఆంధ్ర, పి 4 వంటి కార్యక్రమాలపై మీరు అవగాహన కల్పించుకుని మిగతావారిగా అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన మండల సమాఖ్య సెక్రటరీ అనుకుల శివకాశి గంగాభవాని, ట్రెజరర్ ఊబా రామలక్ష్మి, వైస్ ప్రెసిడెంట్ మారిశెట్టి రేణుకలను సభకు పరిచయం చేశారు. సభకు హాజరైన వారికి ఏపీఎం రామకృష్ణ ఆధ్వర్యంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో శిక్షణ కల్పించారు. ఈ కార్యక్రమంలో పెరవలి ఎంపీడీవో కేయుఆర్ పద్మజ, ఈఓఆర్డి హెచ్ వెంకటరమణ, ఎంఈఓ షేక్ నూర్జాన్, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# నాలుగు రోజుల్లో చోరీ కేసుని ఛేదించిన పోలీసులు




**ధవళేశ్వరం, మేజర్ న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లా ఎస్ పి డి.నరసింహ కిషోర్ మరియు సౌత్ జోన్ డి ఎస్ పి భవ్య కిషోర్ ఆదేశాల ప్రకారం ధవళేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన చోరీ కేసులో నిందితుడు జీరి ఆకాష్ రెడ్డి ను ధవళేశ్వరం పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళితే ఈ నెల ఒకటవ తేదీని స్థానిక గ్రంథాలయ వీధిలో పట్టపగలు బయట గడివేసిన ఇంట్లోకి చొరబడి బంగారు వస్తువులు, వెండి వస్తువులు గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. ఈ కేసు విషయంలో సిఐ టీ.గణేష్ ఆధ్వర్యంలో ఎస్ఐ హరిబాబు మరియు సిబ్బంది ప్రత్యేక నిఘా పెట్టి దొంగల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. దీనిలో భాగంగా స్థానిక సున్నం బట్టి వీధి గంగాలమ్మ రేవు వద్ద జీర ఆకాష్ రెడ్డి (సాహు) ఇరవై సంవత్సరాల యువకుడు పోలీస్ వారు రావడం చూసి పారిపోవుట కు ప్రయత్నించ గా సిబ్బంది సహాయంతో చాకచక్యంగా సి ఐ గణేష్ అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు పైన ఇదివరలో ధవళేశ్వరం పోలీస్ స్టేషన్ లో 3 కేసులు ఉన్నాయని, నిందితుడు నుండి ఒక బంగారు చైన్,ఒక బంగారు నల్ల పూసల త్రాడు, ఒక జత బంగారు చెవిలీలు, ఒక వెండి గ్లాస్ మరియు రెండు వెండి గిన్నెలను ఒక బంగారు లక్ష్మీదేవి రూపు మరియు రెండు కుందులు స్వాధీనపరుచుకున్నట్లు చెప్పారు. అతని వద్ద దొరికిన ఆభరణాలు మొత్తం విలువ సుమారుగా బహిరంగ మార్కెట్లో 2,15,000 రూపాయలుగా ఉంటుంది అని చెప్పారు. సదరు కేసులలో ప్రతిభకనపరిచిన, ధవళేశ్వరం పోలీస్ స్టేషన్ సి ఐ టి గణేష్, ఎస్ ఐ బి హరిబాబు, సిబ్బంది శ్రీనివాసరావు దుర్గ ప్రసాద్, లక్ష్మణ రావులను అభినందిస్తూ సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ డి. నరసింహ కిషోర్ రివార్డ్ ప్రకటించారు.

# జనసేన పార్టీ కార్యకర్తలతో ముఖాముఖి సమావేశం





**యు.కొత్తపల్లి, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం కొత్తపల్లి మండలం, కొత్తపల్లి గ్రామంలో సురక్ష కన్వెన్షన్ లో యు.కొత్తపల్లి మండలం జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. తొలి రోజు యు.కొత్తపల్లి మండలంలో కొత్తపల్లి, ఉప్పాడ, ఎండపల్లి, అమీనాబాద్, అమరవిల్లి, కొండెవరం గ్రామాలు చెందిన జనసేన కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. పిఠాపురం నియోజకవర్గంలో జనసేన పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు, పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేస్తున్న కార్యకర్తలకు సరైన గుర్తింపు ఇవ్వడం, కొత్తగా పార్టీలో చేరిన నాయకులను సమన్వయ పరుచుకుని ముందుకు సాగడం తదితర అంశాలపై సమావేశంలో కూలంకషంగా చర్చించారు. అలాగే పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సూచనలు మేరకు నియోజకవర్గంలో ప్రతి గ్రామం నుండి ఐదుగురు ముఖ్యమైన కార్యకర్తలను ఎంపిక చేయడం పైన చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ పిఠాపురంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు మధ్య సమన్వయ లోపం లేకుండా ముందుకు సాగే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. అధినేత సూచనలు మేరకు గురువారం నుండి నియోజవర్గంలో అన్ని గ్రామాల కార్యకర్తలతో నాయకులు అందరం కలిసి ముఖాముఖిగా మాట్లాడి అభిప్రాయాలు తెలుసుకుంటామన్నారు. అన్ని గ్రామాల్లో సమావేశాలు పూర్తి అయిన తర్వాత నివేదికను పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కు అందిస్తామని ఆయన ఆదేశాల మేరకు తదుపరి కార్యచరణ రూపొందిస్తామన్నారు. శుక్రవారం యు. కొత్తపల్లి మండలంలో మిగిలిన గ్రామాల కార్యకర్తలతో ముఖాముఖి సమావేశాలు జరుగుతాయని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు, డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు, మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, మర్రెడ్డి శ్రీనివాస్, డా. జ్యోతుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# దివంగత పుక్కళ్ల సత్తిబాబు జ్ఞాపకార్థంగా రోగులకు పళ్లు పంపిణీ





**ధవలేశ్వరం, మేజర్ న్యూస్ :** ధవలేశ్వరం తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు దివంగత పుక్కళ్ళ సత్తిబాబు రెండవ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు మరియు తెలుగుదేశం నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో గవర్నమెంట్ హాస్పిటల్ వద్ద రోగులకు పళ్ళు, రస్కులు, పంచడం జరిగింది. ధవళేశ్వరంలో వివిధ దేవాలయాల వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పండూరి అప్పారావు, సీనియర్ నాయకులు ఆళ్ల ఆనందరావు, ఎర్రమోతు ధర్మరాజు, వర్రే రాజేష్, గుబ్బల దశరథ రామయ్య , ఇల్లా రాంబాబు, పౌరోజు మాణిక్యాలరావు, బత్తిని ఏడుకొండలు, కే వి నాగేశ్వరావు, రెహమాన్ ఖాన్ ఎల్లపు పాండురంగారావు, ఆళ్ల విటల్, దాసరి చిన్న రమణ, కొత్తూరు దుర్గారావు నాలా రమేష్, దొడ్డి బాబ్జి, చోల్ల వెంకటేష్, దాసరి సాగర్, కోనాడ సత్తిబాబు, బొక్క శ్రీనివాస్, బొక్క భగవాన్, బొబ్బిలి రామకృష్ణ, కుంది అనిల్ కుమార్ సిరిపెల్లి కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే వర్మకు గన్ మెన్లు కేటాయింపు

**– క్యాబినెట్ హెూదా ప్రచారంతో క్యాడర్‌లో జోష్**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం మాజీ ఎమ్మెల్యే, టిడిపి అధికార ప్రతినిధి ఎస్వీఎస్ఎన్ వర్మ కు ప్రభుత్వం భద్రత కల్పిస్తూ... గన్ మెన్లను కేటాయించింది. ఈ మేరకు వారు గురువారం విధుల్లో చేరారు. తమ నాయకుడికి భద్రత కల్పిస్తూ గన్ మెన్లను కేటాయిం చడంపై..టిడిపి శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. క్యాబినెట్ హెూదా కల్పిస్తారు అన్న ప్రచారం జోరుగా సాగుతుం డడంతో.. పిఠాపురం టిడిపి క్యాడర్లో జోష్ నెలకొంది. కూటమి ప్రభుత్వం విజయం సాధించి అధికారం చేపట్టినప్పటి నుండి తమ నాయకుడికి సరైన గుర్తింపు, గౌరవం దక్కలేదని, ఎమ్మెల్సీ ఇస్తామని అధిష్టానం హామీ ఇచ్చినా..అది నెరవేరకపోవడంతో టిడిపి శ్రేణులు అసంతృప్తితో ఉన్నాయి. నియోజకవర్గంలో జరిగే కార్యక్రమాల్లో సైతం తగిన ప్రాధాన్యం లేకపోవడంతో నిరాశకు లోనవుతున్న సందర్భంలో... గన్ మెన్‌లు గురువారం విధుల్లో చేరడం మరియు తమ నాయకుడికి క్యాబినెట్ హెూదా కల్పిస్తారంటూ జోరుగా ప్రచారం సాగుతుం డడంతో..టిడిపి క్యాడర్లో నూతన ఉత్సాహం నెలకు ఉంది. తమ నాయకుడికి కష్టానికి తగిన ఫలితం దక్కిందని టిడిపి శ్రేణులు చెబుతున్నాయి.

# సీఎం సహాయనిధి పేదలకు వరం లాంటిది



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** పేదల వైద్య సహాయం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందిస్తున్న సహాయ నిధి ఎంతోమంది పేద ప్రజలకు ఒక వరంలా మారిందని కూటమి నాయకులు, వాడపల్లి ఆలయానికి కాబోయే చైర్మన్ ముదునూరి వెంకట్రాజు, సొసైటీ అధ్యక్షులు ముదునూరి రాంబద్ర రాజు లు అన్నారు. గురువారం రావులపాలెం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చేతుల మీదుగా సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఆత్రేయపురం మండలానికి 18 మందికి 11 లక్షల 5 వేలు సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా వెంకటరాజు మాట్లాడుతూ కొంతమంది నిరుపేదలు ఆర్థిక ఇబ్బందులతో వైద్య సహాయం పొందలేక మిన్నకుండిపోతున్నారు, ఈ విషయాన్ని గ్రహించిన ముఖ్యమంత్రి ఒక నిధి ఏర్పాటు చేయడం సంతోషించతగ్గ విషయం అన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు మెరుగుపరిచేందుకు కోట్లాది రూపాయలు నిధులు ఖర్చు పెడుతున్నారన్నారు. వైద్య ఆరోగ్య శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయడం ఇందుకు నిదర్శనం అన్నారు.

# కుమ్మరి కార్పొరేషన్ డైరెక్టర్‌గా భీమబత్తుల సత్యనారాయణ

**- నియామకంపై బీసీ నాయకులు హర్షం**



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** కాకినాడ రూరల్, పెనుమర్తి గ్రామం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు భీమబత్తుల సత్యనారాయణ రాష్ట్ర కుమ్మరి కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. దాదాపు 45 ఏళ్లుగా పార్టీ జెండా మూసి కష్టపడ్డ ఆయనకు ఈ గుర్తింపు రావడంపై బీసీ సెల్ నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు అందించిన సహకారంతో ఈ నియామకం సాధ్యమైందని నాయకులు పేర్కొన్నారు. గురువారం ఉదయం కాకినాడలోని ఆయన కార్యాలయం వద్ద బీసీ సెల్ నాయకులు నులుకుర్తి వెంకటేశ్వరరావు, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ చెప్పడి వెంకటేశ్వరరావు, కార్యాలయ ఇన్‌చార్జ్ మేకా లక్ష్మణమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు, ఉమ్మడి తూర్పుగోదావరి పశ్చిమ గోదావరి జిల్లాల టిడిపి కోఆర్డినేటర్, రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ డైరెక్టర్ సుజన్ కృష్ణ రంగారావు లు ఫోన్ ద్వారా రాష్ట్ర కుమ్మరి కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన భీమబత్తుల సత్యనారాయణ అభినందించారు. ఈ సందర్భంగా బీసీ సంఘాల నాయకులు భీమబత్తుల సత్యనారాయణను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ "పార్టీ కోసం 45 ఏళ్లుగా అహర్నిశలు కృషి చేసిన సత్యనారాయణకు సముచిత స్థానం దక్కింది. పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్కరికి ప్రతిఫలం తప్పక వస్తుంది" అన్నారు. కార్యాలయ ఇన్‌చార్జ్ మేకా లక్ష్మణమూర్తి మాట్లాడుతూ "భీమబత్తుల సత్యనారాయణ నియామకం ప్రతి కార్యకర్తకు స్ఫూర్తి" అని తెలిపారు. డైరెక్టర్‌గా నియమితులైన భీమబత్తుల సత్యనారాయణ మాట్లాడుతూ "పార్టీ కోసం మరింత కృషి చేస్తాను. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ఆశీస్సులతో ఈ పదవి రావడం జరిగింది. వారికి ప్రత్యేక కృతజ్ఞతలు" అని తెలిపారు ఈ కార్యక్రమంలో జున్నూరు బాబ్జి, ఐటిడిపి సతీష్, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## రూ.5 లక్షలతో వాటర్ ట్యాంక్ మరమ్మతులు పనులు

**స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన వాసంశెట్టి సత్యం గారు**



**కాజులూరు, సెప్టెంబర్ 4 :** కాకినాడ జిల్లా కాజులూరు మండలం ఆర్యవటం గ్రామంలో రూ.5 లక్షల రూపాయలతో రక్షిత మంచినీరు పథకం (వాటర్ ట్యాంక్) మరమ్మత్తు పనులను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ గారి తండ్రి వాసంశెట్టి సత్యం గారు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఆర్యవటం గ్రామంలో ప్రస్తుతం త్రాగునీరు సరఫరా చేస్తున్న వాటర్ ట్యాంక్ శిథిలావస్థకు చేరుకుంది. 40 వేల లీటర్ల సామర్థ్యం గల ఈ వాటర్ ట్యాంక్ ను మరమ్మతులు చేసే నిమిత్తము మండల పరిషత్ నిధులు నుంచి రూ.5 లక్షలు కేటాయించారు. గురువారం సాయంత్రం కాజులూరు మండల ప్రజా పరిషత్ అధికారి జె. రాంబాబు, వీఆర్వో, కూటమి పార్టీ నాయకులు కోట తాతబ్బాయి, పెంకె అప్పారావు, చందాల ఆదినారాయణ, కుడిపూడి దొరబాబు, హనుమంతు చౌదరి, చంద్రు వీర్రాజు చౌదరి తదితరుల సమక్షంలో వాసంశెట్టి సత్యం మరమ్మత్తు పనులు ప్రారంభించారు. అనంతరం గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్న అన్నదాన భవన నిర్మాణానికి రూ.లక్ష విరాళం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి వకుల మాత అన్నదాన భవన నిర్మాణానికి గురువారం అనకాపల్లి జిల్లా, నర్సీపట్నంకు చెందిన కల్లా శేషకుమారి, సత్యసాయి పవన్, వారి కుటుంబ సభ్యులు రూ.1,00,116లు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. దాతలకు ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

# విద్యార్థుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలి



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** విద్యార్థుల పట్ల ఉన్నతాధికారులు బాధ్యత రహితంగా వ్యవహరించడం సరికాదని సిపిఐ డివిజన్ కార్యదర్శి జుత్తుక కుమార్ విమర్శించారు. రంపచోడవరం ఏజెన్సీ డివిజన్ పరిధిలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థుల పట్ల విద్యా, గిరిజన సంక్షేమ అధికారులు బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రంపచోడవరం డివిజన్ కార్యదర్శి జుత్తు కుమార్ ఆరోపించారు. స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పలు ఆశ్రమ పాఠశాలల విద్యార్థులను సిపిఐ డివిజన్ కమిటీ నాయకులు గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ రంపచోడవరం ఏజెన్సీ డివిజన్ పరిధిలో గత సంవత్సరం కాలం నుండి పలు ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల మరణాలు సంభవించడం జరిగిందన్నారు. విద్యాలయాలలో అనారోగ్యానికి గురైన విద్యార్థులకు వైద్యం అందించడంలో అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారన్నారు. అలాగే ఆశ్రమ పాఠశాలలో కనీస మౌలిక సదుపాయాలు కరువయ్యాయని, అనేక సమస్యలు విలయ తాండవం చేస్తున్నాయన్నారు. ఒక్క ఆశ్రమ పాఠశాలలో పూర్తిస్థాయిలో ఉద్యోగులు లేరని, కొన్ని ఆశ్రమ పాఠశాలలను అధికారులు గాలికి వదిలేసారని విద్యార్థులను కలవడానికి వచ్చిన తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ఈ విషయాన్ని గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. ఎక్కడైనా సమస్య వస్తే దాన్ని పరిష్కరించకుండా తూతూ మంత్రంగా సస్పెన్షన్ చేస్తున్నారని అన్నారు. రాజవొమ్మంగి, అడ్డతీగల, వై.రామవరం, గంగవరం మండలాలకు ఒక అరాచక వ్యక్తిని ఎటిడబ్ల్యూఓ గా నియమించారని, అతను గతంలో వార్డెన్‌గా పనిచేసిన కాలంలో అనేక ఆరోపణలు ఎదుర్కొన్నాడని ఆరోపించారు. ఆయన పని చేస్తున్న కాలంలో పనసలపాలెం ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులపై దాడి చేయడం జరిగిందని, ఆ విషయాన్ని ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లినా చర్యలు లేవని కుమార్ అన్నారు. తల్లిదండ్రులు ఏ భరోసాతో తమ పిల్లల్ని చదివించాలని ఆయన ప్రశ్నించారు. జరిగిన ఘటనలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రతి ఆశ్రమ పాఠశాలలో ఏఎన్ఎం ను నియమించాలని, ఖాళీగా ఉన్న కుక్, కమాటీ, వాచ్‌మెన్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకురాలు గోము దుర్గ, పార్టీ నాయకులు దినేష్ రెడ్డి, వెంకట్రావు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఏపి ఎన్‌జీజీవో అసోసియేషన్ సభ్యులు

**- ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి వినతి**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్‌ను గురువారం ఏపిఎన్‌జిజివో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుపులేటి శ్రీనివాస్, ఇంఛార్జి అధ్యక్షులు మట్టపర్తి వెంకటేశ్వరరావు, కార్యదర్శి పేప కాయల వెంకటకృష్ణ, జిల్లా ఉపాధ్య క్షులు పాలపర్తి మూర్తిబాబు, సరెళ్ళ చంద్రరావు, చార్లెస్ పాల్, సిటీ అధ్యక్షులు అరదాడి సత్తిరాజు తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి ఉద్యోగుల వివిధ సమస్యలను పరిష్కరించ వలసిందిగా కోరారు.

## సానా సతీష్‌బాబు కార్యాలయంలో ఘనంగా గణపతి హోమం



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా సామర్లకోట మండలం కొప్పవరం గ్రామంలోని రాజ్యసభ సభ్యులు సానా సతీష్‌బాబు కార్యాలయంలో జరుగుతున్న వినాయక చవితి వేడుకల్లో భాగంగా గురువారం ఉదయం గణపతి హోమంను ఘనంగా నిర్వహించారు. కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన వినాయక పందిరిలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు అరిగెల శ్రీనివాసరావు, బన్నీ, కోటిపల్లి సతీష్, సంగాడి వీరబాబుపాల్గొన్నారు. పురోహితులు చావలిసాంబశివ శర్మ ఆధ్వర్యంలో వేదపండితులు శాస్త్రోక్తంగా గణపతి హోమాన్ని నిర్వహించారు. కార్యాలయంఇన్‌ఛార్జ్ మేకాలక్ష్మణమూర్తి పర్యవేక్షణ లో గణపతి నవరాత్రి మహోత్సవాలు వైభవంగా కొనసాగుతు న్నాయి. ఈసందర్భంగా అర్చకులు మాట్లాడుతూ 'రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కార్యాలయంలో గణపతి నవరాత్రి మహోత్సవాల సందర్భంలో స్వామివారికి గణపతి హోమం వైభవంగా నిర్వహించాం. హోమానికి ప్రత్యేకమైన విశిష్టత వుంది' అని తెలిపారు. కార్యక్రమంలో జున్నూరి బాబ్జి, జెడ్ఆర్‌యుసిసి సభ్యులు ముత్యాల అనిల్, టిడిపి సీనియర్ నాయకులు నులుకుర్తి వెంకటేశ్వరరావు, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, సంగాడి బంగారు రాజు (బ్రదర్స్), బర్ల శ్రీనివాసు, అంకమ్మరెడ్డి రామానాయుడు, ఐటిడిపి సతీష్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రపురం నియోజకవర్గాన్ని కాకినాడ జిల్లాలో విలీనం చేయాలి

**- పలువురికి అఖిల పక్ష జేఏసీ నాయకులు వినతి పత్రం**







**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్యబ్యూరో :** రామచంద్రపురం నియోజకవర్గాన్ని కాకినాడ జిల్లాలో విలీనం చేయాలని ప్రభుత్వ మంత్రివర్గ ఉప సంఘం కన్వీనర్, మంత్రి అనగాని సత్య ప్రసాద్‌కి, సభ్యులు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి అఖిల పక్ష జేఏసీ నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రామచంద్రపురం నియోజకవర్గాన్ని కాకినాడ జిల్లాలో కలపడం ఎందుకు అవసరమో కూలంకషంగా వివరించారు. ముందుగా కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌కి కూడా జేఏసీ తరఫున వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ మాగాపు అమ్మిరాజు, కో-కన్వీనర్ బత్తుల సిద్దూ, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు దొమ్మలపాటి సత్యనారాయణ, పి.వై.ఎల్ నాయకుడు వానపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.